
## పోలవరం ప్రాజెక్టులో కదలిక



2

TELTEL/2021/81079


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

ఆదివారం జూన్ 23,2024




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం జూన్ 23,2024 పేజీలు :8 వెల :రూ 6/-

## శంషాబాద్‌లో

# ఆరోగ్య హబ్

### అన్ని రోగాలకు అక్కడ వైద్య సేవలు

**విదేశాల నుంచి వచ్చే రోగులకు గ్రీన్ ఛానెల్**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**అభివృద్ధిలో చంద్రబాబుతో పోటీ పడతామని వెల్లడి**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
ప్రపంచంలోని అన్ని జబ్బులకు సంబంధించి ఒక్కచోటే వైద్యం అందేలా తెలంగాణ హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చుట్టూ 500-1000 ఎకరాలు సేకరించి ప్రపంచంలో పేరుగాంచిన వైద్య సంస్థలన్నీ అందులో నెలకొల్పేలా చూస్తామన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి కూడా స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. విదేశాల నుంచి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఒక గ్రీన్‌ఛానెల్ ఏర్పాటు చేసి, అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ఉందని సీఎం పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, పరిశోధన సంస్థ 24వ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆసుపత్రి ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అధ్యక్షత వహించారు.. "ఎన్టీఆర్ ఆలోచనతో చంద్రబాబు సహకారంతో 24 వసంతాలు పూర్తి చేసుకొని... లక్షల మందికి సేవలందించి దేశంలోనే ఆదర్శంగా నిలిచిన ఈ సంస్థ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఎన్టీఆర్ సతీమణి బసవతారకమ్మకి క్యాన్సర్ రావడం, ఆమెను కోల్పోవడంతో ఆ దుఃఖం, బాధ ఇంకెవరికీ కలగొద్దనే ఉద్దేశంతో 1988-89లో ఈ సంస్థకు పునాది వేశారు. తర్వాత వివిధ రకాల ఆటంకాలు ఎదురైనా... 2000లో చంద్రబాబు రెండోసారి సీఎం అయ్యాక... నాటి ప్రధాని వాజ్‌పేయిని పిలిపించి, ఆయన చేతుల మీదుగా సంస్థను ప్రారంభింపజేశారు. నాడు ఎన్టీఆర్ కన్న కల... నెరవేరింది. ఆయన ఏ లోకంలో ఉన్నా మనందరినీ కచ్చితంగా ఆశీర్వదిస్తారు. ఈ సంస్థకు సంబంధించిన లీజు, భవనాల అనుమతుల విషయమై ఆసుపత్రి ఛైర్మన్ బాలకృష్ణ నా దృష్టికి తీసుకొచ్చిన వెంటనే క్యాబినెట్‌లో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మేమంతా వేర్వేరుగా ఉన్నా... ఈ హోదా, గౌరవం ఎన్టీఆర్ ఇచ్చిన అవకాశాలతోనే సాధ్యమయ్యాయి. ఆయన సూచించిన మార్గంలో పేదలకు సేవ చేయాలనే ఆలోచనను అందిపుచ్చుకున్న మేం ఇలాంటి సంస్థకు భవిష్యత్తులోనూ అండగా నిలబడతాం" అని భరోసా ఇచ్చారు. మిగతా 2 పేజీలో

## 'ఆధారం' పోతోంది!




**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
సాంకేతిక సమస్యలు, ఇతరత్రా కారణాలతో రాష్ట్రంలో పలువురు... ఆధార్ కార్డుల పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆన్‌లైన్‌లో చూస్తే అవి డీయాక్టివేట్ అయినట్లు కనిపిస్తుండడంతో వారిని ఆందోళనకు గురిచేస్తోంది. వాటిని తిరిగి యాక్టివేట్ చేయించుకునే ప్రక్రియ గందరగోళంగా తయారైంది. ప్రధానంగా ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. ఆధార్ కార్డు జారీ అయి పదేళ్లు దాటితే అప్‌డేట్ చేసుకోవాలని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఆధార్ కేంద్రాలకు వెళ్లినప్పుడు, ఆస్తుల రిజిస్ట్రేషన్ తదితర సందర్భాల్లో ఇవి బయటపడుతున్నాయి. ఇవీ.. ప్రధాన కారణాలు!ఆధార్‌కార్డుల జారీ సమయంలో పలువురు నిర్దిష్ట వయసు పేర్కొనకుండానే వివరాలు నమోదు చేసుకున్నారు. దీంతో వయసు, ఇతరత్రా మిగతా 2 పేజీలో

## జనాభా ప్రాతిపదికన



# నిధులివ్వండి

**సెస్సులు, సర్ఛార్జీలు 10 శాతానికే పరిమితం చేయండి**

**రాష్ట్రాల నికర రుణ పరిమితి ఎంతో బడ్జెట్‌కు ముందే చెప్పండి**

**కేంద్ర ఆర్థిక మంత్రికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
'కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల విడుదలకు ఒక నిర్దిష్ట విధానాన్ని పాటించడంలేదు. రాష్ట్రాలకు న్యాయం జరగాలంటే ఆ నిధులను జనాభా నిష్పత్తి ప్రకారం దామాషా పద్ధతిలో విడుదల చేయాలి' అని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఇక్కడి భారత మండపంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ నేతృత్వంలో జరిగిన కేంద్ర బడ్జెట్ సన్నద్ధత సమావేశంలో, ఆ తర్వాత జీఎస్టీ మండలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరఫున డిమాండ్లను వినిపించారు.వివరాలు ఇవీ... "కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు తగ్గుతున్న వాటాను భర్తీ చేయాలంటే సెస్సులు, సర్ఛార్జీల గరిష్ఠ పరిమితిని 10శాతానికి పరిమితం చేయండి. రాష్ట్రాలకు ఏటా అనుమతి ఇచ్చే నికర రుణ పరిమితి వివరాలను బడ్జెట్‌కు ముందే స్పష్టంగా తెలియజేయండి. దానివల్ల రాష్ట్రాలు బడ్జెట్‌ను కచ్చితంగా రూపొందించుకోవడానికి వీలవుతుంది.

**తెలంగాణకు వచ్చే నిధులు తగ్గాయి...**
కేంద్ర ప్రాయోజిత పథకాల కింద తెలంగాణకు వచ్చే నిధులు తగ్గాయి. ఈ పథకాలకు జనాభా దామాషా ప్రకారం నిధులు ఇవ్వాలి. ఈ విషయంలో ఒక్కో రాష్ట్రానికి ఒక్కో సూత్రం వర్తింపజేయకుండా అన్నింటికీ జనాభా ప్రాతిపదికగానే నిధులు విడుదల చేయాలి. 2023-24లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.4.60 లక్షల కోట్లలో తెలంగాణకు రూ.6,577 కోట్లు మాత్రమే (1.4%) వచ్చాయి. జనాభా నిష్పత్తి ప్రకారం చూస్తే ఆ మొత్తం చాలా తక్కువ. కేంద్ర ప్రాయోజిత పథకాలను పునఃసమీక్షించాలి. లక్ష్యాలను చేరుకోవడానికి వీలుగా లేని పథకాల స్థానంలో కొత్తవి ప్రవేశపెట్టాలి. వాటికి బ్రాండింగ్ వంటి షరతులు లేకుండా రాష్ట్రాలు స్థానిక అవసరాలకు తగ్గట్టు మార్పులు, చేర్పులు చేసుకొని అమలుచేసే వెసులుబాటు కల్పించాలి.

**ఆదాయ పంపిణీలో పెరిగిపోతున్న అసమానతలు**
దేశం నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటోంది. నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని ఉద్యోగావకాశాలు కల్పించే నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. ఆదాయ పంపిణీలో అసమానతలు పెరిగిపోతున్నాయి. ఇది చాలా ప్రమాదకరం కాబట్టి ఆదాయాన్ని న్యాయబద్ధంగా పంపిణీచేసి సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేసేలా బడ్జెట్‌లో చర్యలు తీసుకోవాలి.

పన్నుల ఆదాయం పంపిణీలో రాష్ట్రాల వాటా తగ్గుతోంది. కేంద్రం సెస్సులు, సర్ఛార్జీల రూపంలో పన్నులు వసూలు చేయడమే ఇందుకు కారణం. వాటిలో రాష్ట్రాలకు వాటా రావడంలేదు. అందువల్ల సెస్సులు, సర్ఛార్జీలు 10శాతానికి మించి ఉండకుండా చూడాలి.ఏపీ విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాలకు ఏటా రూ.450 కోట్ల గ్రాంట్ ఇవ్వాల్సి ఉంది. ఇందులో ఇంకా రూ.2,250 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఈ మొత్తాన్ని విడుదల చేయడంతోపాటు, ఈ గ్రాంట్ వ్యవధిని మరో ఐదేళ్లు పొడిగించాలి.రాష్ట్రం ఏర్పడిన మొదటి సంవత్సరంలో తెలంగాణకు రావాల్సిన రూ.491 కోట్ల కేంద్ర ప్రాయోజిత నిధులను కేంద్ర ఆర్థిక శాఖ ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేసింది. ఆ మొత్తాన్ని తిరిగి తెలంగాణకు ఇప్పించాలి.ఉపాధి హామీ కింద రాష్ట్రాలపై విధించిన పరిమితులను తొలగించాలి. ఆస్తులను మిగతా 2 పేజీలో

## ఎల్ఆర్ఎస్‌పై సర్కారు మథనం

**కోర్టు వ్యాజ్యాల అంశం సీఎం దృష్టికి..**

**పరిష్కరించుకునే దిశగా కసరత్తు**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
రాష్ట్రంలో పెండింగులో ఉన్న అక్రమ లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) చిక్కుముడులు విప్పేందుకు అధికారులు మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇటు హైకోర్టులో, అటు సుప్రీంకోర్టులో వ్యాజ్యాలుండడంతో నాలుగేళ్లుగా ఈ వ్యవహారం అపరిష్కృతంగా ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఎల్ఆర్ఎస్ వ్యవహారాన్ని కొలిక్కి తెస్తామని ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క పలు సమీక్షల సందర్భంగా చెప్పారు. మున్సిపల్ వ్యవహారాలపై ముఖ్యమంత్రి త్వరలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తారని.. అప్పటికి ఎల్ఆర్ఎస్ చిక్కులపై సీఎంకు నివేదిక అందించాలని అధికారులు సిద్ధమవుతున్నారు. ఎల్ఆర్ఎస్‌పై ప్రస్తుతం హైకోర్టులో స్టే ఉంది. సుప్రీంకోర్టులో కూడా వ్యాజ్యం దాఖలైనా.. అది ఇంతవరకు అడ్మిట్ కాలేదని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు స్టే ఎత్తివేత కోసం అఫిడవిట్ దాఖలుకు సీఎం నుంచి అనుమతి కోరాలని నిర్ణయించారు. హైకోర్టులోనే పరిష్కారాన్ని పొందటం ద్వారా లక్షల మంది దరఖాస్తుదారులకు వెసులుబాటు కల్పించినట్లవుతుందని ఓ అధికారి తెలిపారు.

**25 లక్షల మంది నిరీక్షణ**
క్రమబద్ధీకరణ కోసం 2020 నుంచి 25.44 లక్షల మంది దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు. ప్లాట్ల యజమానుల్లో కొందరు ఇళ్ల నిర్మాణం కూడా చేపట్టారు. మరికొంత మంది హైకోర్టు ఉత్తర్వుల మేరకు భవన నిర్మాణ అనుమతుల కోసం అదనపు ఫీజు చెల్లించి ఇళ్లు నిర్మించుకున్నారు. ఏళ్ల కిందట స్థలాలు కొనుక్కున్న వారు.. ఇప్పుడు వాటిని విక్రయించుకుని కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలనుకుంటున్నారు.


క్రమబద్ధీకరణ కాకుండా విక్రయిస్తే వాటికి రిజిస్ట్రేషన్లు అయ్యే పరిస్థితి లేకపోవటంతో కొనుగోలుదారులు ముందుకు రావటం లేదని, వచ్చినా తక్కువ మొత్తానికి అడుగుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత డిసెంబరులో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ ఏడాది మార్చి నెలలోనే ఎల్ఆర్ఎస్ దస్త్రాల పరిష్కారానికి ఉపక్రమించింది. దరఖాస్తుదారులకు స్థానిక అధికారులు నోటీసులు కూడా జారీ చేశారు. తర్వాత లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో ప్రక్రియ ఆగింది. ఇప్పుడు ఈ వ్యవహారాన్ని త్వరగా పరిష్కరించుకుంటే రాష్ట్ర ఖజానాకు కొంత ఉపయుక్తంగా ఉంటుందని సర్కారు భావిస్తోంది.


మిగతా 2 పేజీలో

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION


# అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి











అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
ఇందల్ వాయి మండలంలోని తుమ్మల రాజయ్య అలియాస్ నర్సింలు వ్యవసాయ సాగు భూమి సర్వే నంబర్ 1181/2 మొత్తం విస్తరణ రెండు ఎకరాల 8 గుంటల 4 సెంట్లు గలదు. నా పక్కనే ఉన్న పాశం పెద్ద గంగారం గారి వ్యవసాయ భూమిని ఉప్పల్వాయి రతన్ ఉప్పల్వాయి రాజేందర్ అనే ఇద్దరు సర్వేనెంబర్ 1171. పి గల భూమిని కొని పక్కనే ఉన్న 1181/2 గల నా భూమిపై కూడా కన్ను వేసి వారు ట్రక్టర్లతో సాగు చేయడం గమనించి అక్కడికి వెళ్లి అడ్డుకోగా వారు బెదిరిస్తూ ఎవరి ని తీసుకొస్తావో తెచ్చుకో ఈ భూమి మొత్తం నాది అని నా భూమిలో కూడా సాగు చేయడం మొదలుపెట్టారు. ఎన్నో చట్టాలు దళిత కోసం ప్రభుత్వాలు తెచ్చిన బడుగు బలహీన వర్గాల చట్టాలు కూడా లెక్కచేయకుండా నాలాంటి దళితునికి న్యాయం జరిపించాలని నాకు ఈ వ్యవసాయ భూమి తప్ప జీవించడానికి ఏమీ లేదని నాకు న్యాయం జరగకపోతే ఇదే వ్యవసాయ భూమిలో నా శవాన్ని చూస్తారని. ఆయన కోరడమైనది వారు నన్ను మా కుటుంబ సభ్యులను బెదిరించడంతో గ్రామ పెద్దలైన గ్రామ అభివృద్ధి కమిటీ కి సమాచారాన్ని అందించగా వారు చెప్పిన కూడా వినకుండా తన పని తను చేసుకుంటూ వెళ్లడంతో ఏమీ తోచక ఇందల్వాయి మండలం అధికారి ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చి తమ భూమిని తమకు విప్పించాలని కోరడమైనది కొన్నది కొంత ఆక్రమిస్తుంది కొండంత అని చూస్తే అర్థమయ్యే విధంగా కనిపిస్తుంది మండల లోని రాజేందర్ సన్నాఫ్ సాంబయ్య కుమారుడు ఆపరేటర్ గా పని చేస్తూ ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నాడని. ఎస్సీ వర్గ సభ్యులు తెలుపుతున్నారు తక్షణమే ఆయనపై తగు చర్యలు తీసుకోవాలని కోరడమైనది వాస్తవాలు లేకుండా ఒకరి భూమిని ఇంకొకరు కబ్జా చేయకుండా కాపాడాలని ఇందల్ వాయి ఎమ్మార్వో వెంకట్రావు ను కోరడమైనది.

# బిజెపిలోకి కేసీఆర్ ను ఆహ్వానించిన: మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**కెసిఆర్ వస్తానంటే వద్దంటాన**

**కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు బిజెపిలోకి రండి**

**అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్**

**లీకేజీల ప్రయోగాశాల కాంగ్రెస్**

**వెంకట్రాంరెడ్డి భూములు దళితులకు వచ్చేవరకు కొట్లాడుతా**

**మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కోసం**



అక్షరవిజేత, హైదరాబాద్ ప్రతినిధి:
హరీష్ రావు బిజెపిలోకి వస్తుండా అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా కెసిఆర్ ఫ్యామిలీని హరీష్ రావు కేటీఆర్ కవితలను బిజెపి పార్టీలోకి సౌ వినయంగా మీడియా ద్వారా ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. బిజెపి పార్టీ విధానం నచ్చి పార్టీ కోసం పని చేస్తామని వచ్చే కమ్యూనిస్టునైనా నక్సలైటు నైనా పార్టీ వదులుకోదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు.తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ నిర్వహించిన మీ ట్ ది ప్రెస్ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత కప్పర ప్రసాద రావు వహించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఉన్న వెంకట్రాంరెడ్డి అనేక అక్రమాలు చేశారంటూ తెలివిగా ఫామ్ ల్యాండ్ పేరిట క్షీరా సాగర్ దళితుల భూములు కన్నేసిన వెంకట్రాంరెడ్డి ప్రొహిబిటేల్లో పెట్టి రైతులను ఇబ్బంది పెట్టి భూములను రైతుల నుండి తీసుకున్నారన్నారు ప్రభుత్వానికి సిలిండర్ చేస్తే తీసుకున్నామంటూ సాకులు చెప్తున్న వెంకట్రాంరెడ్డి అవినీతి బాగోతం బయటపడ్డదన్నారు. దళితుల భూములు వారికి పెంచేలా న్యాయపోరాటం చేస్తానన్నారు.

ఆదేశాలతో జంతు బలిని ఆపాలంటూ ఉన్న కోర్టు ఇచ్చిన ఆర్డర్ తో అక్రమ గో రవాణా అడ్డుకున్న కార్యకర్తలను స్వయాన తానే కోర్టులో కేసు వాదించి బేలు పిటిషన్ వేశానని పాత కేసుల పేరుతో పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని నేడు వారికి బేల్ మంజూరు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లీకేజీలకు ప్రయోగశాలనే కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ లో జరిగిన అవినీతి మరే పార్టీలోను జరగదని నీట్ పేపర్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు వెలువడే వరకు వేచి చూడాల్సిన అవసరం జగ్గారెడ్డి తెలివి ఉండే మాట్లాడుతున్నాడా అని ఆయనకు పరిశ్రమలపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని మండిపడ్డాడు తెలంగాణలో టిఆర్ఎస్ విఆర్ఎస్ ఇచ్చారని తాము మెదక్ సీటు పై పెట్టుకున్న ఆశలను పార్లమెంటు సీటు బిజెపికిచ్చి కెసిఆర్ ఆశలపై నీళ్లు చల్లారన్నారు. మూడవసారి మోడీ ప్రధానమంత్రి అయ్యేందుకు మెదక్ గెలిపించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మల్లన్న సాగర్ భూ బాధితుల సమస్యలను పరిష్కరిస్తానని మినీ ఇండియా గా పేరు ఉన్న పటాన్చెరులోని పరిశ్రమల సమస్యలను పరిష్కరించి. మెదక్ జిల్లాలో పరిశ్రమలు విస్తరింపజేసి ఉపాధి కల్పనే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేస్తానని. జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులు సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు.జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్డబ్ల్యూ జే జాతీయ జాతీయ ఉపాధ్యక్షులు పెద్దపురం నరసింహా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఐఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కార్యదర్శి భరత్ కుమార్ శర్మ టీజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి కృష్ణ పొడిచెట్టి రమేష్ దాసన్న రాష్ట్ర కార్యదర్శి దశరథ్, కనకా రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బాపూరావు, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వేముల సుదర్శన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి రాష్ట్ర నాయకులు సాయి శరత్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దేవులపల్లి ఎల్లయ్య నల్లగొండ అధ్యక్షులు భూపతి రాజు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా జనగాం జిల్లా అధ్యక్షులు బూస రమేష్ యాదవ్ మెదక్ అధ్యక్షులు రామయ్య కామారెడ్డి, యాదాద్రి భువనగిరి హైదరాబాద్ టీజేయు బృందం తదితరులు పాల్గొన్నారు



# శంషాబాద్‌లో ఆరోగ్య హబ్

మొదటిపేజీ తరువాయి
**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

18 గంటలు పని చేస్తాం...
"మనకు ప్రజల్లో గుర్తింపు రావాలంటే... నైపుణ్యమున్న ఆటగాడితోనే పోటీ పడాలని పెద్దలు చెబుతుంటారు. పక్కరాష్ట్రంలో నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక... అభివృద్ధి, సంక్షేమంలో ఆయనతో పోటీపడే అవకాశం నాకు వచ్చింది. గతంలో 12 గంటలు పనిచేస్తే సరిపోతుందని అనుకున్నా. కానీ, ఇప్పుడాయన 18 గంటలు పనిచేస్తే... నేను 12 గంటలతో సరిపెడితే కుదరదు. మనం కూడా 18 గంటలు పనిచేయాల్సిందేనని మా అధికారులు, సహచరులతో చెప్పా. అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడి రెండు తెలుగు రాష్ట్రాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నా. సినిమాలు, రాజకీయాల్లో ఎన్టీఆర్‌తో పోటీపడే వారు లేరు. దేశంలో సంకీర్ణ రాజకీయాలకు ఆయనే పునాది వేశారు. బసవతారకం ఆసుపత్రి, రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేద వాడికి కూడు, గూడు ఉండాలనే గొప్ప ఆశయాలతో ఆయన ఉన్నతంగా పనిచేశారు. వాటినే వారసత్వంగా ఇచ్చారు. వారసత్వంగా రాజకీయాలే కాదు... సంక్షేమం, సేవలను కూడా స్వీకరించాలి. మొదటితరంలో ఎన్టీఆర్... రెండోతరంలో చంద్రబాబు, బాలకృష్ణలు ఉన్నారు. మూడోతరంలోని లోకేష్, భరత్‌లు ఈ సేవలను బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. బాలకృష్ణ కోరినట్లు ఆసుపత్రి 25వ వార్షికోత్సవమే కాదు... 30వ వార్షికోత్సవానికి కూడా నేనే వస్తా" అని రేవంత్ స్పష్టంచేశారు.
త్వరలో అమరావతిలోనూ బసవతారకం ఆసుపత్రి పనులు ప్రారంభిస్తాం
అడిగిన వెంటనే పెండింగ్‌లో ఉన్న భూమి లీజును పొడిగించిన సీఎం రేవంత్‌రెడ్డికి బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ... "ఆసుపత్రి ఛైర్మన్‌గా పనిచేయడం నా పూర్వజన్మ సుకృతం. ఆసుపత్రిపై నమ్మకంతో ప్రభుత్వాలు కూడా మాకు సాయం అందిస్తున్నాయి. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నిరంతరం కృషి చేస్తాం. త్వరలో అమరావతిలోనూ ఆసుపత్రి పనులు ప్రారంభిస్తాం" అని ప్రకటించారు. ఆసుపత్రి సీఈవో డాక్టర్ కూరపాటి కృష్ణయ్య మాట్లాడుతూ... 110 పడకలతో ప్రారంభమైన ఆసుపత్రి నేడు 600 పడకలకు చేరుకుందన్నారు. ఇక్కడ ఏడాది కాలంలో రూ.125 కోట్ల విలువైన రాయితీతో కూడిన చికిత్సలు అందించామన్నారు. అనంతరం గత ఆర్థిక సంవత్సరంలో ఆసుపత్రికి అండగా నిలిచిన దాతలు... ఎస్‌బీఐ, ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్, దివ్యశక్తి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంకుర్ ప్రాజెక్టులు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, జనచైతన్య హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, టయోట్సు రేర్ ఎర్త్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, క్రిటికల్ రివర్ టెక్నాలజీస్ లిమిటెడ్, లియోపిలిజేషన్ సిస్టం ఇండియా లిమిటెడ్, కోర్ కార్బన్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ప్రతినిధులను రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు. కార్యక్రమంలో ఆసుపత్రి ట్రస్టు బోర్డు సభ్యులు, ప్రఖ్యాత క్యాన్సర్ నిపుణులు నోరి దత్తాత్రేయుడు, నామా నాగేశ్వరరావు, జేఆర్ఎస్ ప్రసాద్, విశాఖ ఎంపీ శ్రీభరత్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన నిధులివ్వండి

మొదటిపేజీ తరువాయి
**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఆదాయ పంపిణీలో పెరిగిపోతున్న అసమానతలు
దేశం నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటోంది. నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని ఉద్యోగావకాశాలు కల్పించే నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
ఆదాయ పంపిణీలో అసమానతలు పెరిగిపోతున్నాయి. ఇది చాలా ప్రమాదకరం కాబట్టి ఆదాయాన్ని న్యాయబద్ధంగా పంపిణీచేసి సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేసేలా బడ్జెట్‌లో చర్యలు తీసుకోవాలి. పన్నుల ఆదాయం పంపిణీలో రాష్ట్రాల వాటా తగ్గుతోంది. కేంద్రం సెస్సులు, సర్‌ఛార్జీల రూపంలో పన్నులు వసూలు చేయడమే ఇందుకు కారణం. వాటిలో రాష్ట్రాలకు వాటా రావడంలేదు. అందువల్ల సెస్సులు, సర్‌ఛార్జీలు 10శాతానికి మించి ఉండకుండా చూడాలి.ఏపీ విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాలకు ఏటా రూ.450 కోట్ల గ్రాంట్ ఇవ్వాల్సి ఉంది. ఇందులో ఇంకా రూ.2,250 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఈ మొత్తాన్ని విడుదల చేయడంతోపాటు, ఈ గ్రాంట్ వ్యవధిని మరో ఐదేళ్లు పొడిగించాలి.రాష్ట్రం ఏర్పడిన మొదటి సంవత్సరంలో తెలంగాణకు రావాల్సిన రూ.491 కోట్ల కేంద్ర ప్రాయోజిత నిధులను కేంద్ర ఆర్థిక శాఖ ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేసింది. ఆ మొత్తాన్ని తిరిగి తెలంగాణకు ఇప్పించాలి.
ఉపాధి హామీ కింద రాష్ట్రాలపై విధించిన పరిమితులను తొలగించాలి. ఆస్తులను సృష్టించే పనులకు అనుమతులు ఇవ్వాలి.
పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలి. మూసీ నది అభివృద్ధి పనులకు, ఆర్ఆర్ఆర్ పూర్తికి కేంద్రం నిధులు ఇవ్వాలి. తెలంగాణకు మరిన్ని నవోదయ పాఠశాలలు కేటాయించాలి.
మూలధన వ్యయ ప్రత్యేక ఆర్థిక సాయం పథకాన్ని రూ.2.50 లక్షల కోట్లకు పెంచాలి.
జీఎస్‌టీకి సంబంధించి...
రాష్ట్ర ప్రభుత్వం సమీకృత రెసిడెన్షియల్ స్కూళ్లకు పెద్ద ఎత్తున పక్కా భవనాలు నిర్మించాలని నిర్ణయించింది. ఇది సంక్షేమ కార్యక్రమం కిందికి వస్తుంది కాబట్టి ఈ భవనాల నిర్మాణంపై జీఎస్‌టీ తొలగించడమో, తగ్గించడమో చేయాలి.

# 'ఆధారం' పోతోంది!

మొదటిపేజీ తరువాయి
**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

సమయంలో వేలిముద్రలు సరిపోక కార్డులు డీయాక్టివేట్ అవుతున్నాయి. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం చిట్యాలకు చెందిన సాయిలు తెలియక ఇదే విధంగా చేయగా ఆయనకు మొదటి నుంచి అసలు ఆధార్ కార్డే లేకుండా పోయింది. ఆయన కుమారుడి కార్డు అప్‌డేట్ చేయబోతే అది డీయాక్టివేట్ అయిపోయింది. ప్రాంతీయ కార్యాలయంలో 40 సార్లు దరఖాస్తు చేసుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది.
ఏళ్ల నుంచి తహసీల్దార్ లాగిన్‌లలో...
ఆధార్ రీజినల్ కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే పుట్టిన తేదీ ధ్రువీకరణ, ఇతరత్రా పత్రాల నిర్ధారణకు అది తహసీల్దార్ లాగిన్‌కు అర్జీలను పంపుతుంది. చాలాచోట్ల రెవెన్యూ

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం జూన్ 23,2024
హైదరాబాద్

## ఎస్పీఎంలో ప్రమాదం.. కాంట్రాక్టు కార్మికునికి గాయాలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కొమురంభీం జిల్లా కాగజ్ నగర్ సిర్పూర్ పేపర్ మిల్లులో శనివారం ఉదయం విధులు నిర్వహిస్తున్న కార్మికునికి ప్రమాదం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికుడు రాజేశం విధులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు చేతిపై పేపర్ మిషన్ పడటంతో ఎడమ చేతికి గాయాలు అయ్యాయి. వెంటనే అతనిని స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మరణించిన జర్నలిస్టుల పిల్లలకు ప్రతీ నెల రూ. 1000/- అందించనున్న మీడియా అకాడమీ



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

జర్నలిస్టుల సంక్షేమ నిధుల నుండి చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు ప్రతీ నెల రూ. 1000/- చొప్పున అందించడానికి మీడియా అకాడమీ నిర్ణయించినట్లు కొమురం భీం జిల్లా డీపీఆర్ఓ సంపత్ కుమార్ తెలిపారు కొమురంభీం జిల్లాలో జర్నలిస్టుల పిల్లలు ఎవరైన ఉంటే జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్ కు బొనోఫైడ్ సర్టిఫికెట్ ను అప్పగించవలెను సూచించారు

## దుర్వాసనగా మారిన డ్రైనేజీ, పట్టించుకోని, సంబంధిత అధికారులు....





అక్షర విజేత: మరికల్/ధన్వాడ

మరికల్:నారాయణపేట జిల్లా లోని నర్వ మండల పరిధిలోని లంకాల గ్రామంలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారిన పట్టించుకోవడంలేదని టిఆర్ఎస్ పార్టీ నాయకుడు డీకే. జనార్ధన్ ఆరోపించారు. ఇట్టి వాసనతో కాలినివాసులు ఇబ్బందుల గురవుతున్నారని పలుసార్లు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. అదేవిధంగా లంకాల గ్రామంలో వీధి దీపాలు కూడా సక్రమంగా వెలగడం లేదని ఆయన ఆరోపించారు. ఇకనైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి సకాలంలో డ్రైనేజీలు శుభ్రం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. లేనియెడల గ్రామస్తుల ఆధ్వర్యం లో గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడిస్తామన్నారు.

## బాన్సువాడకు బాజిరెడ్డి గోవర్ధన్? కెసిఆర్ ఆదేశం..

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో.



బాన్సువాడ బారాస మాజీ శాసనసభాపతి, ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోయారు. దీనివల్ల భారత రాష్ట్ర సమితి పార్టీపై ప్రభావం పడకుండా వాటిని కాపాడుకోవడానికి కేసీఆర్ తన వంతుగా కృషి చేస్తున్నారు. బాన్స్వాడలో భారత రాష్ట్ర సమితి పార్టీ కాపాడడానికి నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమర్థుడైన నాయకుడని భావించిన కేసీఆర్, ఆయనకు బాన్స్వాడ నియోజకవర్గం బాధ్యతలు అప్పగించడానికి కేసీఆర్ ప్రయత్నాలు సాగిస్తున్నారు. శుక్రవారం తెలంగాణ భవన్ జరిగిన మీడియా సమావేశంలో బాజిరెడ్డి గోవర్ధన్, పోచారం శ్రీనివాస్ రెడ్డి పై తీవ్రమైన విమర్శలకు దిగారు. అంతేకాకుండా దమ్ముంటే బారస పార్టీకి రాజీనామా చేసి మళ్లీ బాన్సువాడ నుంచి కాంగ్రెస్ నుంచి గెలిచి మీ సత్తా ఏందో చూపుకో అంటూ సవాల్ చేశారు.. అంతేకాకుండా తానే పోటీగా ఉంటానని కూడా సవాల్ విసిరారు. 2004లో బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్మూర్ నుంచి బాన్సుడకు వలస వచ్చి పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓటమి పాలు చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు బాజిరెడ్డి గోవర్ధన్ కు బాన్సువాడ నియోజకవర్గంలో మంచి పట్టు ఉంది. ఆయనకు బలమైన నాయకులు ఉన్నారు. ఇప్పటికీ ఏదైనా పని అవసరమైతే బాజిరెడ్డి గోవర్ధన్ వద్దకు వెళ్లి పనులు చేయించుకుంటున్నారు. అధికారంలోకి లేకున్నా బాజిరెడ్డి గోవర్ధన్ పార్టీలకు అతీతంగా పనులు చేసిపెట్టే నాయకుడిగా గుర్తింపు పొందాడు. దీనిని దృష్టిలో పెట్టుకొని బాన్స్వాడలో బారస పార్టీ బలహీనం పడకుండా, పట్టు కోల్పోకుండా బాజిరెడ్డి గోవర్ధన్ కు మళ్ళీ బాన్సువాడకు పంపాలని గులాబీ నేత కేసిఆర్ తో పాటు, హరీష్ రావు, కేటీఆర్ ఆలోచిస్తున్నారు. బాజిరెడ్డ గోవర్ధన్ వల్లేబాన్సువాడలో బారాస కు మంచి రక్షణ ఉంటుందని, ఆ పార్టీలో ఉన్న నాయకులు గానీ, కార్యకర్తలు గాని ఇతర పార్టీకి వెళ్లకుండా బారాసలోనే కొనసాగుతారని దీనిని దృష్టిలో పెట్టుకొని, బాజిరెడ్డికి బాన్సువాడ కు పూర్తి బాధ్యతలు ఇవ్వాలంటూ అధిష్టానం ఆలోచిస్తుంది. బాజిరెడ్డి గోవర్ధన్ బాన్సువాడకు వస్తే ఇప్పటికే పోచారం శ్రీనివాస్ రెడ్డి పై ఎంతోమంది వ్యతిరేకత ఉంది, ఆ వ్యతిరేకతను బాజిరెడ్డి క్యాచ్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. బాజిరెడ్డి తప్ప ఎవరి సాధ్యం కాదు. ఎందుకంటే బాజిరెడ్డి గోవర్ధన్ ఐదేళ్లు బాన్సువాడ ఎమ్మెల్యేగా పనిచేశారు. పార్టీలకు అతీతంగా అందరికీ పనులు చేసి పెట్టి మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అలాంటి నాయకుడు, బాన్స్వాడకు వస్తే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారులు, ఆయన అనుచరులు చేసే ఆగడాలకు అడ్డుకట్ట పడే అవకాశాలు ఉన్నాయి. దీంతోపాటు బారస పార్టీ బలహీన పడకుండా బలపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. బాజిరెడ్డి గోవర్ధన్ బాన్సువాడకు వస్తే మళ్లీ బారాస బలం పెరిగే అవకాశాలు ఉన్నాయి. బాజిరెడ్డి ఒక బలమైన నాయకుడు కావడం వల్ల, పోచారం ఆయన అనుచరులకు బాజిరెడ్డి చెక్కుపెట్టే అవకాశాలు ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని బాజిరెడ్డికి బాన్సువాడ పగ్గాలు అప్పగించడానికి అధిష్టానం సిద్ధంగా ఉంది.. ఇంకా బాజిరెడ్డి నుంచి సంకేతాలు రావాల్సి ఉంది.

## నర్సాపూర్లో కొండపోచమ్మ సాగర్ కాలువలో భూమీపోతున్న రైతులధర్నా

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:



కొండపోచమ్మ సాగర్ రిచ్ టు కాలువ లో భూములు కోల్పోతున్న రైతులు చిన్నచింత కుంట గ్రామం నుండి నర్సాపూర్ లోని రైతు వేదికకు భారీగా తరలివచ్చారు. రైతు వేదికలో నర్సాపూర్ ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భూ నిర్వాసితుల సమస్యల పైన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ కాలువలో భూములు కోల్పోతున్న రైతులు ఇండ్లు, చెట్లు, పైపులైన్లు, ఇతర ఇతర ఏ సామాగ్రి కోల్పోయిన వాటి గురించి వివరాలు రాసి ఆర్డిఓ ఆఫీస్ లో వినతులు సమర్పించాలని ఆర్డీవో తెలిపారు. ఇంకేమైనా అభ్యంతరాలు ఉంటే ఆ వివరాలు రాసి ఇస్తే జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా గారికి మీ సమస్యల గురించి వివరిస్తానని, ఇప్పుడు వచ్చే పరిహారం కంటే ఇంకేమైనా ఎక్కువ అయ్యే అవకాశాలు ఉంటాయి కావున మీ సమస్యల పైన దరఖాస్తులు ఇవ్వాలని రైతులను కోరారు. ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి విన్నపం మన్నించని రైతులు రైతు వేదిక పక్కనే ఉన్న రోడ్డుపై అకస్మాత్తుగా రైతులు ధర్నాకు దిగారు. వెంటనే ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి రైతుల వద్దకు వచ్చి మీకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని, ఇలా రోడ్డుపై బైఠాంచి ధర్నా చేస్తే మీకు ఏమైనా ఉపయోగం ఉందా అని ఆయన రైతులను ప్రశ్నించారు. మీకు కావాల్సిన న్యాయం కలెక్టర్ గారి ద్వారా జరిగే విధంగా చూస్తానని ఆర్డీవో రైతులకు హామీ ఇవ్వగా ధర్నా విరమించారు. అనంతరం రైతు మహేష్ గౌడ్ మాట్లాడుతూ మా గ్రామంలో ఇంతకుముందే కాలేశ్వరం కాలువ కోసం రైతుల భూములు పోయాయని, మళ్లీ కొండపోచమ్మ సాగర్ కోసం భూములు సేకరణ చేస్తున్నారని రెండు పసళ్ళు పండే భూములు తీసుకుంటున్నారని, రైతులకు అన్యాయం జరుగుతుందని, భూమికి భూమి అయినా ప్రభుత్వం ఇవ్వాలని లేదంటే రైతులు ఆత్మహత్యలు చేసుకునే రోజులు ఉన్నాయని ఆయన వాపోయారు. గతంలో ఉన్న ప్రభుత్వం రైతులకు మోసం చేసి పబ్బం గడుపుతున్నారని, ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా నష్టపరిహారం ఇవ్వాలని ఆయన కోరారు. రైతుల వద్ద భూములు తీసుకుంటే తాగునీటి అవసరం కోసం మాత్రమే తీసుకోవాలని, పనికిమాలిన పనుల కోసం రైతులను ఇబ్బంది పెట్టొద్దని, రైతు బాధపడితే దేశం బాధపడతదని , రైతు గోస మంచిది కాదని రైతులకు సరైన నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, పద్మావతి, లింగం గౌడ్, రమేష్, ఆంజనేయులు, పోచయ్య, శ్రీనివాసరెడ్డి, కంచం రాములు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే 365 రోడ్డులో విద్యుత్ స్తంభం తొలగించకుండా రోడ్డు వేసిన వైనం

### వాహనదారులకు ఇబ్బందికరంగా మారిన నేషనల్ హైవే

అక్షర విజేత, కొమురవెల్లి:



సూర్యాపేట నుండి సిద్దిపేట పోవు ఎన్ హెచ్ 365 రోడ్డు మరమ్మత్తులు సంబంధించి చేర్యాల నుండి దుద్దెడ క్రాసింగ్ రోడ్డు పోయే మధ్యలో గల మర్రిముచ్యాల గ్రామంలో రోడ్డు వెడల్పులో విద్యుత్ సరఫరా అవుతున్న విద్యుత్ స్తంభం రోడ్డులో మధ్యలోనే ఉంచి విద్యుత్ స్తంభాన్ని తొలగించకుండా రోడ్డు వేయడం జరుగుతుంది. రోడ్డు కాంట్రాక్టర్, వర్క్ చేస్తున్న వర్కర్స్ ని పరిసర ప్రాంత గ్రామ వాసులు ఇటు ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్న ఆ విద్యుత్ స్తంభంను తొలగించాలని ఎంత మొర పెట్టుకున్న కూడా దాన్ని తొలగించకుండా రోడ్డు వేయడం జరిగింది. కాంట్రాక్టర్ ఇప్పటికైనా విద్యుత్ డిపార్ట్మెంట్తో మాట్లాడి దానినీ తొలగించి రోడ్డును మరమత్తు చేయాలని మర్రిముచ్యాల గ్రామ ప్రజలు, రోడ్డు మీద పోయే వాహనదారులు కోరుచున్నారు.

## ట్రాలీ వెనకాల మృతదేహం కలకలం



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రం సమీపంలో టాటా ఏస్ ట్రాలీ వెనకాల ఓ వ్యక్తి మృతదేహం కలకలం రేపింది శనివారం తెల్లవారుజామున స్తానికులు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు సంఘటనా స్థలానికి చేరుకున్న సిర్పూర్ ఎస్ఐ ధీకొండ రమేష్ దర్యాప్తు చేస్తున్నారు ప్రమాదమా లేక మరేదైన కారణమా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు

## అంగన్వాడి ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ....

### -మూడు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతం....



అక్షర విజేత, మరికల్/ ధన్వాడ

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో యువకుమండలి కార్యాలయం నందు అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రాజెక్టు అధికారి సరోజినీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది దని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అరుణ, రాజేశ్వరి ,స్వర్ణ, మహేశ్వరి, అమ్మక్క ,మల్లేశ్వరి , మరియు మాస్టర్ ట్రైనర్ పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాజేష్ కుమార్ గౌడ్ మరికల్ మండల వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# ఘనంగా ఏరువాక పౌర్ణమి....






అక్షర విజేత, మరికల్/ధన్వాడ

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని హనుమన్వాడ, లో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు ఎద్దులను అలంకరించి పురవీధులలో ఊరేగింపు గా తిప్పడం జరిగింది, ఈ విషయం రైతులు దేవునితో ఇలా కోరారు, జలసిరులతో పుడమి పులకించాలి, ప్రకృతి పచ్చదనంతో రాష్ట్రం శోభిల్లాలి, అన్నదాతల జీవితాలు కళకళలాడాలని భగవంతున్ని కోరుకుంటూ,మరికల్ మండల ప్రజలందరికీ ఏరువాక పున్నమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెద్ద సముద్రాల గ్రామంలో కిరాణా షాప్ లపై పోలీసు దాడి





అక్షర విజేత సిద్దిపేట

కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద సముద్రాల గ్రామంలో వేముల చంద్రమౌళి,.వేముల మల్లేశం, బుక్క చంద్రం,.మౌతమ్ నాగరాజు,పోలోజు సంపత్ పై ఐదుగురు వారి యొక్క కిరాణా షాపులో అక్రమంగా బెల్ట్ షాప్ నడుపుతున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది కోహెడ పోలీసులు వెళ్లి 5 షాపులపై రైడ్ చేసి బీర్లు విస్కీ బాటిల్ లు, లిక్కర్ బాటిల్ అందాజ మొత్తం 149.760 లీటర్ల మధ్యన్ని స్వాధీనం చేసుకుని పై ఐదుగురిపై కేసులు నమోదు చేసి పరిశోధన ప్రారంభించిన కోహెడ ఎస్ఐ తిరుపతి.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో అక్రమ వ్యాపారాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, బెల్ట్ షాపులు నడిపిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలుజరుగుతుందని తెలిపారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన బెల్ట్ షాపులు నడిపిన, గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ఏరువాక పౌర్ణమి పండుగ ముంగారు సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన గద్వాల ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికినా మున్నూరు సంఘం నాయకులు




అక్షర విజేత గద్వాల బ్యూరో: రాయచూరు పట్టణంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రాయచూరు పట్టణ మున్నూరుకాపు ఆధ్వర్యంలో నిర్వహించిన ముంగారు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథీగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. రాజ్యసభ సభ్యుడు గారు ఎంపీ హాజరయ్యారు.

ఎమ్మెల్యే రాయచూరు మున్నూరు కాపు నాయకులు , యూత్ సభ్యులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు ఘనంగా స్వాగతం పలికారు.

ఎద్దులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు . రాయచూరు మున్నూరు కాపు సంఘం నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ని శాలువాలతో సన్మానించారు .

గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్రంలో, కర్ణాటక రాష్ట్రంలో రైతు ఆనందంగా, సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుందన్నారు. ఆధునిక కాలంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు సంబురాలు చేసుకోవడం అభినందనీయమన్నారు. రైతులు చల్లగా ఉంటేనే రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ రాష్ట్ర, కర్ణాటక రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించిందని..వర్షాలు పుష్కలంగా పడి పంటలు సుభిక్షంగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను .

మున్నూరు కాపు సమాజ అభివృద్ధి కోసం నా వంతుగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాననీ తెలియజేశారు.

కార్యక్రమంలో రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జి వేణుగోపాల, జెడ్పీటీసీ రాజశేఖర్ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్ తిమ్మారెడ్డి, కౌన్సిలర్ మురళి , కె.టి దొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుంద, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు, ప్రభాకర్ గౌడ్, శ్రీరాములు, కేశవ్ రెడ్డి , చంద్రశేఖర్, కురుమన్న, రాయచూర్ లోమున్నూరు కాపు సంఘం నాయకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్లో పోచారం చేరికను వ్యతిరేకిస్తున్న ఏనుగుల రవీందర్ రెడ్డి వర్గం...

## పోచారం కాంగ్రెస్ లోకి ఉంటే తాము ప్రాణ త్యాగాలు చేసుకుంటాం..

## రవీందర్ రెడ్డి సమక్షంలో కార్యకర్తల శపథం



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ కేంద్రంలో శనివారం రోజున ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం పోచారం కు వ్యతిరేకంగా ప్రెస్ మీట్ పెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ30 ఏళ్లుగా బాన్స్వాడ నియోజకవర్గానికి రారాజుగా వెలిగి ఎమ్మెల్యే నుంచి సభాపతి వరకు పదవులు చేపట్టి చివరి సమయంలో శుక్రవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిక పట్ల బాన్సువాడ నియోజకవర్గం లోని ఏనుగుల రవీందర్ రెడ్డి వర్గంలో వ్యతిరేకత వెలువబడుతుంది. అమెరికన్ నుంచి మొట్టమొదటిసారిగా బాన్స్వాడ ల జరిగే నియోజకవర్గం కార్యకర్తల సమావేశానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ బాన్సువాడ ఇన్చార్జి ఏనుగుల రవీందర్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ద్విచక్ర వాహనాలతో రవీందర్ రెడ్డి కి స్వాగతం పలికారు. అనంతరం క్యాంప్ ఆఫీస్ లో జరిగిన కార్యకర్తల సమావేశంలో పోచారం చేరికపై కార్యకర్తలు నుంచి తీవ్రంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. 30 ఏళ్లుగా బాన్స్వాడ పై పడి తండ్రి కొడుకులు దోచుకుని తిన్న మళ్లీ కాంగ్రెస్లోకి పదవి కోసం రావడానికి బాన్స్వాడ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. కాంగ్రెస్ ఇంచార్జి ఏనుగుల రవీందర్ రెడ్డి ముందే కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పోచారం చేరిక పట్ల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పోచారం శ్రీనివాసరెడ్డి నీ కాంగ్రెస్ పార్టీలోకి చేర్పించుకోవద్దు అంటూ కార్యకర్తలు ఏనుగుల రవీందర్ రెడ్డి ముందు మొరపెట్టుకున్నారు. 30 ఏళ్లు పోచారం శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారులు, వారి అనుచరులు పెట్టిన బాధలు భరించలేక గ్రామాలను వదిలిపెట్టి పోయామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం బాన్స్వాడకు బలమైన నాయకుడైన ఏనుగుల రవీందర్ రెడ్డి నాయకత్వం చేపట్టడంతో ఎంతో సంబరపడిపోయామని, ఇక తమ కష్టాల నుంచి గడ్డకి ఎత్తమని ఆశించిన తమకు మళ్లీ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారంటూ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తమ ఆవేదన వెలగకుకున్నారు. పోచారం పీడా విరిగిందంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి పదవుల కోసం వచ్చి తమని మళ్లీ వేధింపులకు గురిచేస్తారని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోకి పోచారం తీసుకుంటే తాము బలిదానం చేసుకుంటామని మరి కొంతమంది హెచ్చరించారు. బాన్సువాడ నయోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి ఏనుగుల రవీందర్ రెడ్డి నాయకత్వంలోనే తాము పని చేస్తామని కార్యకర్తలు వెల్లడించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ గడ్డ కూడా తాకనివ్వమని కార్యకర్తలు తీవ్రంగా హెచ్చరించారు. తక్షణం పోచారం శ్రీనివాస్ రెడ్డిని, అనే కుమారులను కాంగ్రెస్ పార్టీ నుంచి తొలగించాలంటూ పెద్ద ఎత్తున కార్యకర్తలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన విన్న ఏనుగుల రవీందర్ రెడ్డి ఈ విషయాన్ని అధిష్టానం వద్దకు తీసుక వెళ్తానని ఎవరు కూడా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దు అని రవీందర్ రెడ్డి భరోసా కల్పించారు.

# మల్కాజ్గిరి ఎంపీ ఈటాల రాజేందర్ కు సత్కరించిన పిసరి కృష్ణరెడ్డి





అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- మల్కాజ్గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గా ఘన విజయం సాధించిన సందర్భంగా రేపు 23వ తేది ఆదివారం ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా మేడ్చల్ లోని వారి నివాసం లో బౌరంపేట్ బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన బీజేపీ మేడ్చల్ జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి ఈ కార్యక్రమం లో బౌరంపేట్ బీజేపీ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి,నల్ల రాంచంద్రరెడ్డి, సరిగారి సత్తిరెడ్డి,డి సీతారాం రెడ్డి,ఆర్ నర్సింహా చారి,శ్రీనివాస్ రెడ్డి,పి మాధవరెడ్డి,రణదీప్ రెడ్డి,ఆకుల సత్యనారాయణ,జంగారెడ్డి, సురేందర్ రెడ్డి,అందె అశోక్, బౌరంపేట్ సింహపురి కాలనీ వాసులు ప్రమోద్ కుమార్,రాజేందర్ రెడ్డి,అశోక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# ఏఆర్ కానిస్టేబుల్ పి. గురునానక్ సస్పెండ్

అక్షర విజేత సిద్దిపేట

పి.గురునానక్, ఏఆర్ కానిస్టేబుల్, పోలీస్ డిపార్ట్మెంట్ సీసీఏ రూల్స్ అతిక్రమించి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన తదనంతరం ఈరోజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.,పోలీస్ డిపార్ట్మెంట్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# సుంకులమ్మ,ఈదమ్మ అవ్వ దేవతలను దర్శించుకున్న సరిత....

**-జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...**

**- మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్...**



అక్షర విజేత గద్వాల బ్యూరో:

గద్వాల పట్టణంలోని సుంకులమ్మ,ఈదమ్మ దేవతలను జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏరువాక పౌర్ణమి సందర్భంగా దర్శించుకున్నారు....అనంతరం వారు మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి అన్నదాత పండుగ నాగరికత ఎంత ముందుకు సాగిన నాగలి లేనిదే పని లేదని, రైతు లేనిదేపూట గడవదని అలాంటి వ్యవసాయానికి సంబంధించిన పండగే ఏరువాక పౌర్ణమన్నారు...విస్తారమైన వర్షాలతో నదులన్నీ నిండి పంట భూములు సిరిసంపదలతో రైతన్నల ఇంట పండుగ వాతావరణం వెదజల్లేందుకు సుంకులమ్మ,ఈదమ్మ దేవతల ఆకాంక్షించారు....నడిగడ్డ రైతులందరికి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.... వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,కౌన్సిలర్లు టి.శ్రీనివాసులు, మహేష్, పులిపాటి వెంకటేష్,డిటిడిసి నర్సింహులు, నాగేంద్ర యాదవ్,జనార్ధన్,భాస్కర్ యాదవ్, తుమ్మల నర్సింహులు,నంబర్ నర్సింహులు,కొటేష్,సి.వై అనిల్,రంజిత్,మద్దిలేట్టి,శివ శంకర్, కుమారి నారాయణ,పెద్దపల్లి శివ,బిల్డర్ రామకృష్ణ,రాము యాదవ్, సామి, తదితరులు పాల్గొన్నారు.





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం జూన్ 23,2024
హైదరాబాద్

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉండి ప్రతి ఫిర్యాదు స్వీకరిస్తాం

## దొంగతనాల నిరోధానికి పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేస్తాం

## జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్య%శీ%గా పని చేస్తామని జిల్లా ఎస్పి తోట శ్రీనివాస రావు అన్నారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము అన్నారు. మహిళలు రక్షణ కోసం, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతామని, అలగే దొంగతనాల నిరోధానికి మరిన్ని సిసి కెమేరాలు ఏర్పాటు చేయించడంతో పాటు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు ప్రజల సహకారం కూడా అవసరమని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చొరవ తీసుకుంటానని అన్నారు. చెడు పనులను ఎవరు ప్రోత్సహించిన ఉపేక్షించేది లేదని ఎస్పీ అన్నారు. మీడియా సమావేశం లో డీ. ఎస్పీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా మంత్రి గారు మా గోడు ఆలకించరా



అక్షర విజేత లినేలకొండపల్లి
నేలకొండపల్లి మండల కేంద్రంలో బస్సుల కోసం ఎదురుచూస్తూ ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని బస్టాండ్ ఆవరణలోకి బస్సులు రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులు పొంగులేటి శీనన్న,ని మండల ప్రజలు కోరుతున్నారు బస్టాండ్ ఆవరణలో కొంత స్థలాన్ని ఫంక్షన్ హాలు కొరకు ఆర్టీసీ వారు లీజుకి ఇవ్వగా మిగిలి ఉన్న స్థలంలోనే బస్సుల రాకపోకలు సాగేలా చూడాలి.రోడ్ల వెంబడి ముసలివారు, విద్యార్థులు బస్సుల కోసం ఎదురుచూస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారు
పొట్టి శ్రీరాములు సెంటర్ లో బస్సుల కోసం ఎదురు చూస్తూ ప్రయాణికు లు గంటల తరబడి నిలబడుతూ ఇబ్బందులు పడుతున్నారు.ఆర్టీసీ అధికారులు కరెంట్ ఆఫీసు ఎదురుగా కొంత స్థలం ఉన్నది కాబట్టి అక్కడ బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది అంతేకాకుండా పాత బస్టాండ్, చెరువు మాదారం క్రాస్ రోడ్డు,కూసుమంచి రోడ్డు లో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఈ మూడు చోట్ల కూడా బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలి. ప్రయాణికులు ఎండల తీవ్రత కారణంగా బస్సుల కోసం ఎదురు చూస్తూ నీరసించి పోతున్నారు. కూర్చోవడానికి షెల్టర్లు ఉంటే బాగుంటుంది. ప్రజలు లికోరుచున్నారు



## సుందరగిరి వారసంత టెండర్ ను దక్కించుకున్న ఐలేని కిషన్ రెడ్డి .



అక్షర విజేత: చిగురుమామిడి
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలోప్రతి శుక్రవారం నిర్వహించే గొర్రెల మేకల వారసంతా టెండర్ ను హుస్నాబాద్ కి చెందిన ఐలేని కిషన్ రెడ్డి 3,03,000 (మూడు లక్షల మూడు వేలు ) రూపాయలకు దక్కించుకున్నారు.శనివారం సుందరగిరి స్పెషల్ ఆఫీసర్,మండల తహసీల్దార్ ఇప్ప నరేందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వారసంత వేలంపాట నిర్వహించారు.వేలంలో 13 మంది పాల్గొన్నారు.కిషన్ రెడ్డి టెండర్ దక్కించుకోగా ఆయనకు పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఐలేని కిషన్ రెడ్డి మాట్లాడుతూ వారసంత నిర్వహణలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, ఎంపీఓ శ్రవణ్ కుమార్,కార్యదర్శి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,ఎంపిటిసి మెడబోయిన తిరుపతి, వెంకటేశ్వర దేవస్థాన చైర్మన్ గందె సంపత్,ఎనగందుల లక్ష్మణ్, వంతడుపుల దిలీప్, మాజీ ఎంపిటిసి కాశ వేణి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థలాలు పొలాలే కాదు ఆర్.అండ్.బి రోడ్లు కూడా అమ్మేస్తాం ..

## అధికారం మాది అధికారులు మా వాళ్లే -ఎక్స్ ఎమ్మెల్యే

## శాశ్వత పరిష్కారం ఒక్క సుధీరుడుతోనే సాధ్యం



అక్షరవిజేత,శ్రీకాళహస్తి:
గత 5 ఏళ్ల పాలనలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలోని 10 గ్రామాలకు చెందిన చిందేపల్లి ఆర్ అండ్ బి రోడ్డు సమస్య సామాన్య ప్రజలను మద్యం సేవించి ఉన్న పోలీసులతో కొట్టించి దేవాలయంలోకి సైతం పోలీసులు బూట్లతో ప్రవేశించి గ్రామస్తులను తన్ని 2.నెలలు కుటుంబాలకు దూరంగా కారు చీకట్లలో నీరు తాగి నిద్రాహారాలు లేని నరకాన్ని చూపిసిఐ పేరే తెలియని గ్రామస్తులకు ఇక ఆయన కులం ఏంటి అనేది ఎలా తెలుసో...?

### అధికారులను తమ గుప్పెట్లో పెట్టుకుని

ఆ సీఐ ను గ్రామస్తులు కులం పేరు పెట్టి దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు మరియు 14 రకాల కేసులు నమోదు చేయించి కంపెనీ నిర్మించక ముందు నుంచి ఉన్న రోడ్డును ప్రభుత్వం ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మించిన ఆర్.అండ్.బి తారు రోడ్డును ఈసీఎల్ కంపెనీ యాజమాన్యానికి అమ్మేసి నడీరోడ్డులో ప్రహరీ కట్టించిన గణుడు ఎక్స్ ఎమ్మెల్యే బియ్యపు.మధుసూధన్ రెడ్డి తన స్వలాభం కోసం గ్రామస్తులతో చర్చించి వారికి కంపెనీ లేదా ప్రభుత్వం నుంచి వేరే రోడ్డు నిర్మించి గ్రామస్తులను సానుకూలంగా కలుపుకుని పోతే తీరిపోయే సమస్యనిపెద్దది చేసి కంపెనీ వారి దృష్టిలో కంపెనీకి సపోర్ట్ చేసేట్లు వ్యవహరించి గ్రామ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడేదని చిందేపల్లె గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ రోడ్డు ద్వారా వెంకటగిరి కి వెళ్లే ప్రయాణికులకు షార్ట్.కట్ రోడ్డుగా 8.కిలోమీటర్ల దూరం తగ్గడం గమనార్హం ఈసీఎల్ కంపెనీ యాజమాన్యం తో చేతులు కలిపి గ్రామస్తులపై అక్రమ కేసులు బనాయించిన ఎక్స్ ఎమ్మెల్యే మరియు కంపెనీ యాజమాన్యం పై విచారణ చేసి చర్యలు తీసుకుని 10 గ్రామాల రాకపోకలకు ఉపయోగపడే చిందేపల్లె రోడ్డును పునః ప్రారంభించి 10 గ్రామాల ప్రజల రాకపోకలకు కృషిచేస్తూ సామాన్య ప్రజల మీద మోపినటువంటి అక్రమ కేసులను కొట్టివేస్తూ నేటికీ కోర్టులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నటువంటి సామాన్య ప్రజలకు విముక్తి కల్పించడానికి ఏరోజుకైనా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వస్తారని కంపెనీ యాజమాన్యంను గ్రామ పెద్దలను కూర్చోపెట్టి చర్చించి శాశ్వత పరిష్కారం చూపుతారని వేయికళ్ళతో ఎదురుచూస్తున్న చిందేపల్లి కృష్ణంపల్లి దుర్గి పేరి నాగంపల్లె నచ్చనేరి పొంగూరు రాజుల పాలెం బండిమానపల్లె మల్లంపల్లి పరమాలపల్లె గ్రామ ప్రజలు కోరుతున్నారు

## కాగజ్ నగర్ లోని ప్రధాన కూడళ్ళలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని ఈఎస్ఐ టర్నింగ్, ఛత్రపతి శివాజీ చౌరస్థా,లారీ చౌరస్తా రాజీవ్ గాంధీ చౌరస్థాలలో కాగజ్ నగర్ మున్సిపాలిటే ఆధ్వర్యంలో, ఎస్పీఎం పేపర్ మిల్లు వారి సౌజన్యంతో స్పీడ్ బ్రేకర్లని ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఎస్ అంజయ్య తెలిపారు. ఈ రోజు మున్సిపల్ మాజీ చేర్మన్ దస్తగిర్, కమీషనర్ ఎస్ అంజయ్య, డీఈఈ రమాదేవి, కౌన్సిలర్లు, ఎస్పీఎం అధికారులు కలిసి రహదారిపై స్పీడ్ బ్రేకర్ల ఏర్పాట్లును పరిశీలించారు.

## మరికల్ ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్....






అక్షర విజేత: మరికల్/ ధన్వాడ:
మరికల్ :నారాయణపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ శనివారం మరికల్ ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ నిర్వహణ తీరును, అధికారుల, ఉద్యోగుల హాజరు రిజిస్టర్ ను ఆయన పరిశీలించారు. అనంతరం కార్యాలయంలోని ప్రజా పాలన ఆన్ లైన్ సర్వీస్ సెంటర్ లో జీరో విద్యుత్ బిల్లు రాని వినియోగదారుల వివరాలను కంప్యూటర్ లో ఎలా నమోదు చేస్తున్నారో పర్యవేక్షించారు. వచ్చే నెల నుంచి అర్హులైన వినియోగదారులందరికీ జీరో విద్యుత్ బిల్లు వచ్చేలా సమగ్ర వివరాలన్నింటిని అన్ లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మరికల్ ఎంపీడీవో పావని, కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో ధరణి రిజిస్ట్రేషన్లు సజావుగా సాగుతున్నాయి

# తహసిల్దార్ వేణుగోపాల్



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లా పిట్లం మండల కార్యాలయంలో ధరణి రిజిస్ట్రేషన్లు సజావుగా సాగుతున్నాయని పిట్లం తాసిల్దార్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ కు వచ్చే భూ యజమానులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ సెంగ్వాన్ ఆదేశాల మేరకుసోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన తెలిపారు విద్యుత్తు శాఖ. విద్యాశాఖ. పోలీసు శాఖ. వైద్యశాఖ అన్ని శాఖల అధికారులు తప్పకుండా తాసిల్దార్ కార్యాలయంలో జరిగే వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొనాలని తెలిపారు

## వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం

అక్షర విజేత జూకల్ నియోజకవర్గ%శీ
ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వ్యవసాయ శాఖపై జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీ కాంతారావు వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా నియోజక వర్గంలో మండలాల వారిగా ప్రస్తుత సీజన్ కు సంబంధించి రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాల వివరాలు మరియు అందుబాటులో ఉన్న ఎరువులు మరియు విత్తనాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.. రైతులకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎరువులు, విత్తనాల కొరత రాకుండా నాణ్యమైన విత్తనాలను సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు..
నకిలీ విత్తనాలు విక్రయించే దుకాణాలు మరియు వ్యాపారస్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు..ప్రభుత్వం రైతులకు ఇస్తున్న రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీ వంటి పథకాలను అర్హులైన లబ్ధి దారులకు చేకూర్చేలా కృషి చేయాలన్నారు..






## ఎస్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైన ఆదర్శ పారశాల విద్యార్థులు



N.ANUSRI



CH.MEGHANA


అక్షర విజేత: చిగురుమామిడి
ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్రస్థాయి పరీక్ష ఎన్.ఎం.ఎం.ఎస్ లో చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ ఆదర్శ పారశాల విద్యార్థులు ముల్కనూర్ గ్రామానికి చెందిన నూకల అనుశ్రీ ముదిమాణిక్యం గ్రామానికి చెందిన చింతం మేఘన లు ఎంపికై ఉపకార వేతనం పొందేందుకు అర్హత సాధించారు. ఇందులో భాగంగా ఎంపికైన విద్యార్థికి సంవత్సరనికీ 12000 రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరలు ఉపకార వేతనం గా పొందనున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎంఎంఎస్ కు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ కొడిమ్యాల శ్రీనివాస్ ఎంఈఓ కొమ్మెర శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు.

## నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన : కొత్త కళ్యాణ్ రావు



అక్షర చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధి వెల్లటూరు గ్రామంలో రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారి సహాయ సహకారాలతో అభివృద్ధిలో భాగంగా చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామంలో విద్యుత్ సమస్యల దృశ్య ఒక కోటి 80 లక్షల రూపాయలతో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు భూమి పూజ చేశారు.గత ప్రభుత్వ పాలనలో చిన్నంబావి మండలంలో అభివృద్ధి శూన్యం అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మంత్రి జూపల్లి కృష్ణారావు గారి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు చిన్నంబావి మండలం మరియు గ్రామాలలో విద్యుత్ సమస్య లేకుండా చేస్తామని ఈ సందర్భంగా కొత్త కళ్యాణ్ రావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్ర రెడ్డి,మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్,చిదంబరం రెడ్డి,చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. చంద్రశేఖర్ యాదవ్,బీచ్ పల్లి యాదవ్,బాలు యాదవ్,మండల నాయకులు,వడ్డేమాన్ బిచ్చన్న,తేజారెడ్డి,రంజిత్ కుమార్ మాజీ సర్పంచుల,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న సిర్పూర్ ఎమ్మెల్యే



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
శ్రీ సిద్ధి బుద్ధి సమేత గణపతి ఆలయం 17వ వార్షికోత్సవంలో సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హారిష్ బాబు శనివారం పాల్గొన్నారు. హైదరాబాద్ లోని దూద్ బౌళిలో శ్రీ సిద్ధి బుద్ధి సమేత గణపతి స్వామి, శ్రీ సీతారామ వీరాంజనేయస్వామి రామందిరంలో జరుగుతున్న 17వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు రామందిరంలో జరుగుతున్న 17వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు..

## మున్సిపాలిటీలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించాలి.

**మున్సిపల్ చైర్మన్‌కు వినతి**

**బిసి సామాజిక వర్గాన్ని అనచి వెయ్యాలని చూసినవారు ఓటమి పాలయ్యారు.**

**వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి పాత మున్సిపల్ కార్యాలయంలో మహర్షి మహర్షి వాల్మీకి విగ్రహాన్ని వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేయాలని కోరుతూ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ కి కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించిన త్వరగా మున్సిపల్ లో కౌన్సిల్లో తీర్మానం చేస్తాను చెప్పడం జరిగింది..మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ట చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు సింగుటం నాయుడు. మాట్లాడుతూ గతంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని కేడిఆర్ నగర్ లోని ఏనుగులబొంద పార్కులో ఏర్పాటు చేసుకుంటే అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ పోలీస్ బలగంతో విగ్రహాన్ని తొలగించి మున్సిపాలిటీ కార్యాలయంలో పడవేసినారు. అహంకార పూరిత వ్యవహారాలకు పూనుకొని బీసీ సామాజిక వర్గాలను అణిచివేయాలని కుట్ర కుతంత్రాలతో నియంతల వ్యవహరించిన నిరంజన్ రెడ్డికి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీసీల అగ్రహానికి గురై గుణపాఠం చెప్పారు అని అన్నారు ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా నాయకులు గొంది నాగార్జున. మండ్ల రాఘవేంద్ర. ఎద్దుల రవి నాయుడు. ఎర్ర రవి నాయుడు . టి శేఖర్ నాయుడు . విజయ్ . వెంకటేష్ నాయుడు. శివకుమార్. బలరాం. టి కళ్యాణ్. టి గణేష్. వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నీట్ గ్రేస్ మార్కులు రద్దు కాదు పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి.

**ఎన్.టి.ఎ ను రద్దు చేయాలి, ఎన్.టి.ఎ. బాధ్యతల నుండి తప్పించాలి.**

**అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన**




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి దేశంలో నీట్ పరీక్ష గందరగోళం పై కేంద్రం గ్రేస్ మార్కులును పోందిన వారి మార్కులు మాత్రమే రద్దు చేసి జూన్ 23న రీ -ఎగ్జామ్ నిర్వహించి, జూన్ 30న ఫలితాలు ఇస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలుపడం కాదని ,అసలు పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లడుతూ నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా,ఎవరైతే గ్రేస్ మార్కులు పోందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి ,వారికి మళ్ళీ రీ -ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కదారి పట్టించడమే అని వారు అన్నారు. దీని వల్లన నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఎర్పడుతుందని తెలిపారు.నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుండా ,ఎన్.టి.ఎ ఎకపక్షంగా వ్యవరిస్తుందని అన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని,హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్,గుజరాత్ రాష్ట్రలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకోచ్చాయని వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడం అవుతుంది అని తెలిపారు. కేంద్రం, బిజెపి పాలిత రాష్ట్రలలో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయని వాటిపై తక్షణమే విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రీ- ఎగ్జామ్ నిర్వహించి, ఎన్.టి.ఎ.ను రద్దు చేసి. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఎన్.టి.ఎ.చైర్మన్, డైరెక్టర్లను తప్పించాలని వారిపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.లేని యెడల దేశవ్యాప్తంగా మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. నాయకులు కుమార్, సాయి,చరణ్,ఈశ్వర్, మహేష్ శ్రీలత,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి....

**విద్యుత్ జీరో బిల్లు,సిలిండర్ రాయితీ రానివారు మాత్రమే...**

**మరికల్ ఎంపీడీవో పావని.**



మరికల్: పేట జిల్లా మరికల్
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉన్నారని ,ఇట్టి కార్యక్రమాన్ని మరికల్ మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మరికల్ మండల ఎంపీడీవో పావని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ జీరో బిల్లు, సిలిండర్ రాయితీ,కేటాయింపు పై గల సమస్యలను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సహాయ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె వివరించారు.జీరో బిల్లు మరియు సిలిండర్ రాయితీ పొందని లబ్ధిదారులు,మాత్రామే తమ తెల్ల రేషన్ కార్డు ,విద్యుత్ రసీదు ,గ్యాస్ సిలిండర్ ఏజెన్సీ బుక్ జిరాక్స్, సిలిండర్ డబ్బులు చెల్లించిన రసీదు,ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న రసీదులను తీసుకొని మరికల్ ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన అధికారికి దరఖాస్తు ను అందజేయాలన్నారు.ఇట్టి అవకాశాన్ని మరికల్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## మండల సర్వసభ్య సమావేశం




అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ బిక్షపతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఎంపీటీసీలు గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయారు మండలంలోని వివిధ శాఖ అధికారులు తమ నివేదికను చదివిన పెంచారు ఎంపీటీసీ నాగులు మాట్లాడుతూ గ్రోత్ అది పథకం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే చాలామందికి అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్న అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏఈ పెంటియానాయక్ పై మండిపడ్డారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బిక్షపతి, ఎంపీడీవో షాజీలుద్దిన్, తో పాటు వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

## జోగులాంబ ఆలయాన్ని దర్శించుకున్న ప్రముఖులు





అక్షర విజేత అలంపూర్
శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నీతి అయోగ్ సభ్యులు డా" వి.కే. సరస్వత్ శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి పూర్ణకుంభం స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను తెలియజేసి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి పురేందర్ కుమార్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏరువాక పండుగ



అక్షర విజేత కృష్ణ
వ్యవసాయదారులకు అత్యంత ప్రధానంగాల ఏరువాక పౌర్ణమి వేడుకలను కృష్ణా మండల కేంద్రంలోని గ్రామాలలో రైతులు ఘనంగా నిర్వహించారు రైతులు తమ ఎద్దులను నీటితో కడిగి స్నానం చేపించి రంగులు వేసి అందంగా ఏద్దులను ముస్తాబు చేశారు సాయంత్రం ఊరేగింపుగా దేవాలయాల చుట్టు ప్రదక్షిణ చేపించి మోషేట్లలో తానంతాడు తెంపి సంబరాలు చేసుకున్నారు ఈ ఏడాది వానలు సకాలంలో కురిసి పంటలు సమృద్ధిగా పండాలని దేవుడిని మొక్కుకున్నారు

## మొలచింతలపల్లి ఆదివాసీ బాధిత మహిళను పరామర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



అక్షర విజేత చిన్నంబావి
నాగర్ కర్నూల్ జిల్లా లోని కొల్లాపుర్ నియోజకవర్గ పరిధిలోని మొల్ల చింతలపల్లి గ్రామ తాండకు చెందిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది.రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన మంత్రి కృష్ణారావు వారి పిల్లల చదువుల బాధ్యతను ప్రభుత్వమే చూసుకుంటుందని భరోసానిచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఇలాంటి దాడులకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదు నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం అని అన్నారు.మంత్రి జూపల్లి నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొలచింతలపల్లి తాండకు చెందిన ఆదివాసీ బాధిత మహిళను ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు.ఇటువంటి ఘటన బాధాకరమన్నారు.ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని,ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు.బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ చెంచు మహిళపై జరిగిన దాష్టీకాన్ని హేయమైన ఆటవిక చర్యగా అభివర్ణించారు.నలుగురు వ్యక్తులు బాధిత మహిళలపై పాశవికంగా దాడి చేసి అమానవీయంగా ప్రవర్తించారని పేర్కొన్నారు.నిందితులకు కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ పాశవిక ఘటన జరిగిన వెంటనే స్పందించామని జిల్లా ఎస్పీతో పాటు ఇతర పోలీసు అధికారులకు ఫోన్ చేసి నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు.నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారన్నారు.ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని ఊపేక్షించేది లేదని,నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని,రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు.వారి ముగ్గురు ఆడపిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యను అందిస్తామని చెప్పారు.కుటుంబంపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని,వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రభుత్వం అండదండగా ఉంటుందని వెల్లడించారు.



# గౌరవెల్లి ప్రాజెక్టు పై మంత్రి పొన్నం సమావేశం





అక్షర విజేత సిద్దిపేట
శనివారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరితో కలిసి గౌరవెల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణంపై రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం 95% పూర్తయినందున గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా రైతులకు లబ్ధి చేకూర్చుటకు పంట పొలాలకు త్వరగా సాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణాలకు అవసరమైన అక్కన్నపేట మండలంలో 132 ఎకరాలు, హుస్నాబాద్ మండలంలో 235 ఎకరాలు మరియు కోహెడ మండలంలో 304 ఎకరాల భూమి సర్వే మరియు పెగ్ మార్కింగ్ ను జులై 10వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. రెవిన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు ఈ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మళ్లీ జూలై 11వ తేదీన సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ 95% పూర్తయినందున మిగతా 5 శాతం పూర్తి కాకపోతే వర్షాకాలంలో డ్యాంకు ఇబ్బంది కలుగుతుందని మిగతా 5 శాతం పూర్తి చేసేందుకు అనుమతి కోసం నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ను కోరాలని అధికారులకు సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇరిగేషన్ శాఖ కింద 500కు పైగా చెరువులు ఉన్నాయని, గౌరవెల్లి ప్రాజెక్టు రైట్ కెనాల్ 47 కిలోమీటర్లు మరియు లెఫ్ట్ మెయిన్ కెనాల్ 14 కిలోమీటర్ల ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గంలోని చెరువులకు సాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన పనులను మూడు కేటగిరీలుగా గుర్తించి పనులను చేపట్టాలని అన్నారు. మెయిన్ కెనాల్ లో నీరు వస్తే రైతులకు నమ్మకం పెరిగి డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ త్వరగా నిర్మాణం అయ్యేందుకు సహకరిస్తారని అన్నారు. కోహెడ సైడ్ వెళ్లే మెయిన్ కెనాల్ నిర్మాణంలో ఉన్న నాలుగు వరుసల జాతీయ రహదారిని క్రాస్ చేసే ప్రాంతాన్ని ముందస్తుగా నేషనల్ హైవే వారికి తెలియజేయాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కింద కవర్ కాని హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు, దేవాదుల, రంగనాయకసాగర్ ల ద్వారా సాగునిరందించేందుకు ప్రణాళికలు వేయాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ఏరియా పర్యాటకరంగ అభివృద్ధికి చాలా అనువైన ప్రాంతమని, గౌరవెల్లి ప్రాజెక్టు ఏరియాలో ప్రభుత్వ భూములను గుర్తించి నివేదిక అందజేయాలన్నారు.అదేవిదంగా హుస్నాబాద్ ప్రాంతంనుండి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా మత్స్య సంపదను అభివృద్ధి పరిచేలా చెర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఇ ఎన్ సి కరీంనగర్ శంకర్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, సిద్దిపేట ఆర్డీవో సదానందం, హుస్నాబాద్ ఇరిగేషన్ డివిజన్ ఈఈ 3 ఈ రాములు, ఇఇ డివిజన్ 4 రమేష్, డిఇ లు, సంబంధిత మండలాల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చడంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు...!

**- వచ్చే నెల నుంచి రూ.31 వేల కోట్లతో రుణమాఫీ అమలు**

**- నేలకొండపల్లి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి**



అక్షర విజేత నేలకొండపల్లి
నేలకొండపల్లి : పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఇందిరమ్మ ప్రభుత్వం వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని, ఎన్నికల సమయంలో ఏ హామీలను ఇచ్చామో వాటన్నింటిని విడతల వారిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా మోటాపురం, శంకరగిరి తండా, రాజేశ్వరపురం, అమ్మగూడెం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, అరెగూడెం, ఆచార్లగూడెం, బోదులబండ, మండ్రాజుపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ కోసం అన్ని సమకూరుస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వచ్చేనెల జూలై నుంచి రుణమాఫీ అమలవుతుందని తెలిపారు. రూ.31 వేల కోట్లతో రైతుల రుణమాఫీ జరుగుతుందని వెల్లడించారు. ప్రభుత్వం చేయబోయే రుణమాఫీని తట్టుకోలేక ప్రతిపక్షం వాళ్లు నోరుజారి ఏవేవో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవాళ్లలో అతిపేదవాళ్లకు ముందు మంజూరు చేస్తామన్నారు. లిఫ్ట్ లు రిపేరు చేయించి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రాజేశ్వరపురం గ్రామంలో నేలకొండపల్లి మండల కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీ బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

అక్షరవిజేత బయ్యారం
నీట్,యూజీసీ నెట్-2024 పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీ పై కాంగ్రెస్ పార్టీ బయ్యారం మండల నాయకులు తాడబోయినా ప్రభాకర్,గులోత్ విక్రమ్ యూత్ కాంగ్రెస్ బయ్యారం మండల నాయకులు కందుకూరి ప్రదీప్ తీవ్రంగా మండిపడ్డారు.దేశ వ్యాప్తంగా23లక్షల మంది విద్యార్థులు రాసినటువంటి నీట్ ప్రశ్న పత్రం లీక్ అవ్వడం అంటే కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం,పరీక్షలు నిర్వహించే బోర్డుల పైన కూడా అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి అన్నారు.వైద్య వృత్తి కి సంబంధించిన ప్రశ్న పత్రం లీకేజీ దేనికి సంకేతమని దేశాన్ని భ్రష్టు పట్టించడానికి బీజేపీ ప్రభుత్వం పూనుకుందని తెలిపారు.నీట్ ప్రశ్న పేపర్లను అంగట్లో సరుకుల్లగా30లక్షల రూపాయలకు అమ్ముకున్నారని తెలిపారు. గత5సంవత్సరాల లో45సార్లు పేపర్ లీకేజీ జరిగిందని దుయ్యబట్టారు.కోట్లాది మంది యువత భవిష్యత్తును కమలం పార్టీ నాశనం చేస్తుందని విమర్శించారు.వివిధ రకాల పరీక్షలు కోసం యువత రేయింబవళ్ళ కష్ట పడుతుంటే వారి తల్లితండ్రులు అన్ని త్యాగం చేసి వారి కోసం బ్రతుకుతుంటే వారి శ్రమ,సమయం,ఆర్థికంగా నష్టబోయి ఆత్మహత్యలకు దారితీస్తుందని విమర్శించారు.వీటిన్నింటికి ఈ అసమర్థ బీజేపీ ప్రభుత్వం కారణమనీ అన్నారు.తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పేపర్ లీకేజీ పై సీబీఐ విచారణ జరిపించి బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆగస్టు 15 నుంచి 2 లక్షల రుణమాఫీ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



అక్షర విజేత:అచ్చంపేట
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం క్యాబినెట్ రైతు రుణమాఫీ పై నిర్ణయం తీసుకోవడం హర్షనీయం రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు.నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలుపై నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్న ఈ సందర్భంగా క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరులు మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ.మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. తెలంగాణ ఇస్తానన్న హామీని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నిలబెట్టుకున్నారని తెలిపారు.2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్లో రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు.వారి మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ 2 లక్షల రైతు రుణమాఫీ హామీని నెరవేర్చామన్నారు. రైతు రుణమాఫీ కోసం రూ.31 వేల కోట్లు అవసరమని తెలిపారు. రైతు సంక్షేమం కోసం కృషి చేసే ప్రభుత్వం తమదని చెప్పుకొచ్చారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన రుణమాఫీ కేవలం రూ.28 వేల కోట్లు అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే తాము రుణమాఫీ చేశామన్నారు. పారదర్శకంగా రైతుబంధు పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు.రైతు భరోసా కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ గార్లపాటి శ్రీనివాసులు, మాధవరెడ్డి,అంతటి మల్లేష్ కాశన్న యాదవ్,రాంప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి నాయకులు భాగం బాగేశ్వరరావుకు నివాళి.



బోనకల్ జూన్ 22
అక్షర్ విజేత :
మండల పరిధిలోని గోవిందపురం (ఏ) గ్రామానికి చెందిన టిడిపి జిల్లా నాయకులు భాగం రమేష్ తండ్రి టిడిపి సీనియర్ నాయకులు భాగం భాగేశ్వరరావు ఇటీవల మృతి చెందగా శనివారం దశదిన కర్మ సందర్భంగా వారి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట నివాళులర్పించిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ,తెదేపా నాయకులు గడ్డం రమేష్, నందమూరి సత్యనారాయణ, తూము పురుషోత్తరావు,సంద్ర ప్రసాద్ మామిళ్ల నరసింహారావు,పారా వెంకటేశ్వర రావు, మండేపూడి గోర్కి,మండేపూడి మోహన్ రావు, ఏసుపోగు నాగేశ్వరరావు పాటిబండ్ల సుబ్బారావు, సాదినేని కొండలరావు, కంచర్ల చిన్నప్ప తదితరులు ఉన్నారు.






## రావికంపాడు జడ్పీ హైస్కూల్లో విజిలెన్స్ తనిఖీ



అక్షర విజేత: చింతలపూడి/కామవరపు కోట.
చింతలపూడి నియోజకవర్గ పరిధి కామవరపుకోట మండలం రావికంపాడులో పర్యటించిన జిల్లా విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ డాక్టర్. వంటిపల్లి విజయకృష్ణ.కామవరపుకోట మండలం రావికంపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యంపియుపి పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును విజయకృష్ణ పరిశీలించారు. ఉదయం ఉన్నత పాఠశాలకు చేరుకుని తొలుత మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకుంటున్న విద్యార్థుల సంఖ్య తదితర వివరాలు ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంటశాలను అక్కడి వసతులను, వంటలను పరిశీలించారు. సిబ్బంది అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సదుపాయాలను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని యంపియుపి పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలనుఅక్కడి మధ్యాహ్న భోజన పథక అమలు తీరును పరిశీలించారు. తదనంతరం ఉన్నత పాఠశాల కు చేరుకుని భోజన కార్యక్రమం జరిగే వరకు అక్కడే ఉండి భోజన తీరును గమనించారు. విద్యార్థులతో విడివిడిగా ముచ్చటించి పథకం అమలు తీరు, ఆహార నాణ్యత, రుచి, మెనూ అమలు, నీటి లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందిస్తే వారు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంటారని, చదువులో రాణిస్తారనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకుని ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని, అమలులో ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు విజయకృష్ణ సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో సిబ్బంది యూనిఫాంలో లేకపోవటం, స్టాకు, రికార్డులు సరిగా నిర్వహించక పోవటంపై విజయకృష్ణ అసహనాన్ని వ్యక్తపరిచారు. సిబ్బంది తమ విధానాలను మార్చుకోవాలని సూచించారు.

## మానవత్వం చాటిన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఈవో బాలాజీ

**గుండెపోటుతో మరణించిన తిరుపతి గౌడ్ దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం చేసిన కొమురవెల్లి ఆలయ ఈవో బాలాజీ**

**ఆలయంలో గత ఇరవై సంవత్సరాలుగా పనిచేసిన తిరుపతి గౌడ్**



అక్షర విజేత, కొమురవెల్లి:
సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ఇరవై సంవత్సరాల నుండి డ్రైవర్ విధులు నిర్వహిస్తున్న శ్రీపతి తిరుపతి గౌడ్ మొగులపల్లి గ్రామం, మండలం రూరల్ వరంగల్ జిల్లా నివాసి శుక్రవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు ఆలయ ఈవో బాలాజీ వారి దహన ఖర్చులు నిమిత్తం ఇరవై వేల రూపాయలు ఇచ్చారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు దేవాదాయ శాఖ ద్వారా వచ్చే బెనిఫిట్స్ అన్ని త్వరగా వచ్చే ఏర్పాటు చేస్తానని తెలిపారు. అతని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ సందీప్, ప్లంబర్ విజయ్ కుమార్, జనరేటర్ ఆపరేటర్ కనకయ్య, కంప్యూటర్ ఆపరేటర్ కొండ శ్రీనివాస్ వారి స్వగ్రామానికి పోయి పరామర్శించారు.



## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం

**రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి,గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీ స్పీకర్ కావడం జిల్లా ప్రజల అదృష్టం**

**రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిగుర్లపల్లి బందయ్య**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిగుర్లపల్లి బందయ్య అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిగుర్లపల్లి బందయ్య అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీ స్పీకర్ కావడం వికారాబాద్ జిల్లా ప్రజల అదృష్టమని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వికారాబాద్ జిల్లా మీద అపూర్వమైన ప్రేమ ఉందని, వికారాబాద్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని అన్నారు. రైతుల నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఆగస్ట్ 15 వరకు రైతులకు రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేయడం ఖాయమని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారెంటీలలో ప్రస్తుతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు ఉచిత వైద్యం, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. త్వరలో మిగిలిన పథకాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు. గుడుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులైన నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, జెనిరుద్దీన్, గోవర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, భీమ్ రెడ్డి, ఖాజతో సహా అందరం కలిసి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి సహకారంతో గుడుపల్లి గ్రామానికి ఎక్కువ నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిగుర్లపల్లి బందయ్య పేర్కొన్నారు.

## ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీ లోనే వుంటా

**స్పీకర్, పట్టణ అధ్యక్షుడు నాకు రాజకీయ గురువులు**

**20వ వార్డు కౌన్సిలర్ జైదుపల్లి మురళి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని 20వ వార్డ్ కౌన్సిలర్ జైదుపల్లి మురళి అన్నారు.ప్రజలకు సేవచేయాలనే దృఢసంకల్పం మాత్రం వంద శాతం ఉందని, ఏ రాజకీయ పార్టీలో చేరితే తన భవిష్యత్తు బాగుపడుతుందో అహర్నిశలు ఆలోచించాడు. తనకంటూ రాజకీయ వారసత్వం లేదని, కుటుంబ సభ్యులు, తన సన్నిహిత రాజకీయ నాయకుల సలహాతో కాంగ్రెస్ పార్టీలో తొలి పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించానని ఆన్నారు. సామాన్య కార్యకర్తగా రాత్రింబగళ్ళు కష్టపడి వికారాబాద్ నియోజకవర్గ అధినాయకత్వం దృష్టిలో పడి మునిసిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్టు సంపాదించాడు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై 20వ వార్డుకు చెందిన రాజీవ్ గృహకల్ప, అనంతగిరిపల్లి నుండి సంచలన విజయం సాధించాడు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 20వ వార్డు కౌన్సిలర్ గా సంచలన విజయం సాధించిన వ్యక్తే జైదుపల్లి మురళి.
రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు రాజకీయ దురంధరులు ఆదిగురువులైన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి మార్గదర్శనం వెలకట్టలేనిదని కొనియాడడం విశేషం. గడ్డం ప్రసాద్ కుమార్, అర్థ సుధాకర్ రెడ్డి అడుగడుగునా మార్గనిర్దేశం చేస్తూ ప్రత్యర్థి రాజకీయ నాయకుల పనితీరుపై ఎండగట్టే విధంగా తీర్చిదిద్దారు. సవాల్ కు ప్రతిసవాల్ విసిరేలా మాటలతో ఉక్కిరిబిక్కిరి చేయాలని వారు సూచించారు. ప్రతి రాజకీయ సమావేశాలలో, అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జైదుపల్లి మురళిని ఘాటైన విమర్శనాత్మక పదజాలాన్ని ప్రయోగించేలా రామబాణాన్ని సిద్ధం చేశారు. జైదుపల్లి మురళి మాటలకు జనాలు కేరింతలు, చప్పట్లతో సమావేశాలు దద్దరిల్లేవి. అధికార పక్షంలో ఉన్న బిఆర్ఎస్ శ్రేణులను 20వ వార్డులో తిష్టవేసిన సమస్యలనే విమర్శనాస్త్రాలుగా సంధించాడు. రాజీవ్ గృహకల్పలో బిఆర్ఎస్ శ్రేణులు రావాలంటేనే వెన్నులో వణుకు పుట్టేలా మాట్లాడేవాడు జైదుపల్లి మురళి. భవిష్యత్తులో రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగేందుకు శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డిల సహాయసహకారం లభిస్తుందని ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో చాట్లపల్లి మల్లేశం (58) కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రోజు సాయంత్రం మరణించాడు.విషయం తెలుసుకున్న మర్కుక్ మండల జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి లు కలసి బాధిత కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి,ల చేతుల మీదుగా అందజేశారు. అలాగే తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్ 1000 రూపాయలు,మాజీ ఉప సర్పంచ్ 1000 రూపాయలు అందజేశారు. వారితో పాటు చేబర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గ్యార మల్లేశం,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి,గ్రామ రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు జాలని బాల్ నర్సయ్య,నాయకులు జయరాం,చాట్ల పల్లి బాల్ నర్సయ్య,చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులు అందరు తమ ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
పోలీస్ అధికారులందరూ తమ ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కే నారాయణరెడ్డి అన్నారు.శనివారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి వీక్లీ పరేడ్ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం లోని పరేడ్ గ్రౌండ్ నందు వీక్లీ పరేడ్ ను పరిశీలించి, పోలీస్ సిబ్బంది అధికారులతో మాట్లాడారు.ఇట్టి కార్యక్రమంలో ముందుగా పరేడ్ కమాండర్ ఆర్ ఐ అంజాత్ పాషా, జిల్లా ఎస్పీకి గౌరవ వందనం చేసిన తర్వాత జిల్లా ఎస్పీ పరేడ్ ను పరిశీలించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క పోలీస్ అధికారి తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ప్రతి రోజు వ్యాయామం కొరకు సమయం కేటాయించుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యం కావున మనం ఆరోగ్యం గా ఉన్నపుడే మనం సక్రమంగా విధులు నిర్వహించవచ్చు అని అన్నారు.మన కుటుంబాన్ని కూడా బాగా చూసుకోవచ్చు, పోలీస్ అధికారులు చురుకుగా, ఉల్లాసంగా, ఉత్సహంగా పని చేయాలంటే ఫిట్ గా ఉండటం చాలా ముఖ్యం అని ఎస్పీ తెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ యు రవీందర్ రెడ్డి , వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఆర్ ఐ లు అంజాత్ పాషా, డేవిడ్ విజయ్ కుమార్ , ఆర్ స్ ఐ లు, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది , ఏ ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావును కలిసిన గుడాల శేఖర్ గుప్తా



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
మెదక్ ఎంపీ రఘునందన్ రావును హైదారాబాద్ లో శనివారం మర్యాద పూర్వకంగా కలిసిన సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త ఈ సందర్భంగా గుడాల శేఖర్ గుప్తా మాట్లాడుతూ మెదక్ ఎంపీ గా బారీ మెజారిటీతో విజయం సాధించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావును హైదారాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలపడం జరిగిందని మెదక్ ప్రజలకు కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి. ఉమ్మడి మెదక్ ప్రాంతాన్ని అభివృద్ధి కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు.
మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలపడం జరిగిందని మెదక్ ప్రజలకు కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి. ఉమ్మడి మెదక్ ప్రాంతాన్ని అభివృద్ధి కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు.

## రాంపూర్ పాఠశాలలో మంచినీటి సప్లై సివిల్ పనుల పరిశీలన ఎంపీడీవో కమలాకర్





అక్షర విజేత పిట్లం.
కామరెడ్డి జిల్లా పిట్లం మండలంలోని రాంపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో అమ్మ ఆదర్శ కమిటీ కింద మంజూరు అయిన సివిల్ పనుల ను పిట్లం ఎంపీడీవో కమలాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో జరిగే పనులను సత్వరంగా పూర్తి చేసి విద్యార్థిని విద్యార్థులకు బాత్ రూమ్ లో త్రాగే నీరు అందుబాటులో ఉంచాలని వారికి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు.ఎం పి ఓ. బ్రహ్మం , రాంపూర్ పంచాయతీ సెక్రటరీ , పాటశాల ప్రధానోపధ్యాయులు నార్యా , పాటశాల సిబ్బంది బస్వయ్యా, శ్వేత తది తరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో స్కూల్ బ్యాగ్ ల పంపిణీ



అక్షర విజేత:అచ్చంపేట
నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రం లో బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతల విద్యార్థులకు ఇదే పాఠశాలలో చదివి అమెరికాలో స్థిరపడిన పూర్వ విద్యార్థి మర్యాద రుక్మా రెడ్డి తన సోదరుడు మర్యాద కృష్ణ రెడ్డి తో స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ,ఉపాధ్యాయులు బాలమణి,వెంకటేష్ మాట్లాడుతూ.పాఠశాల సాధించిన ప్రగతిని, విద్యార్థులు సాధించిన గురుకుల సీట్ల వివరాలను, పాఠశాలలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు అబాకస్,స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య,చిల్డ్రన్ బ్యాంకు,గురుకుల,నవోదయ ప్రవేశ పరీక్షల కోసం ప్రత్యేక తరగతులు,టి.ఎల్.ఎం తో కృత్యాధార అర్థవంతమైన బోధన వివరాలను దాతలకు తెలియజేసి కృతజ్ఞతలు తెలిపారు.కృష్ణ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.మేము కూడా ఇదే పాఠశాలలో చదువుకొని గొప్ప స్థాయికి చేరుకొన్నామని, పాఠ్యపుస్తకాలను భద్రపరచుకోవడాని ఉపయోగపడే స్కూల్ బ్యాగ్ లను పే బ్యాక్ టు ది సొసైటీలో భాగంగా ఇవ్వడం సంతోషంగా ఉందని,మీరు బాగా చదువుకుని భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.టీచర్ల కృషిని అభినందించారు. రాంచంద్రయ్య,హెచ్.ఎం నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 25 మందికి 14,100 జరిమానా

అక్షర విజేత సిద్దిపేట
సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ ,చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 25, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం రోజు సిద్ధిపేట అడిషనల్ జెఎఫ్సియం వి. శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 25 మందికి ? 14,100/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పోలీస్ అధికారులు పిర్యాదుదారులతో ఓపికతో మాట్లాడాలి

### పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

### ముఖ్యమైన కూడళ్లలో సీసీటీవీలు ఏర్పాటు చేయాలి

### జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి






అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ఫిర్యాదుదారులతో పోలీస్ అధికారులు ఓపికతో మాట్లాడాలని జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ అధికారులతో పరిచయ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించి, వారితో ఓపికతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని, జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలనీ, పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సీసీటీవీ లను ఏర్పాటు కు కృషి చేయాలనీ, జిల్లాలోని ముఖ్యమైన కూడలాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేసుకోవాలని, రోడ్డు ఆక్సిడెంట్ లను, సైబర్ నేరాలను, ఆత్మహత్య కేసులను తగ్గించుటకు పోలీస్ అధికారులు అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలనీ,జిల్లాలో నమోదు అయినా కేసులలో కచ్చితంగా నిందితులకు శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు కేసులు ఇన్వెస్టిగేషన్ చేయాలనీ, పిర్యాదులు అందిన వెంటనే పోలిస్ అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేసి, అండగా ఉండాలని ఎస్పీ తెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ యు రవీందర్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి, పరిగి డీఎస్పీ కరుణసాగర్ రెడ్డి, జిల్లా వర్టికల్ ఇంచార్జ్ డీఎస్పీ జానయ్య, ఏ ఆర్ డీఎస్పీ వీరేష్, ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ లు, ఎస్ లు, ఆర్ ఎస్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్గి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలతో పాటు చెట్ల కొమ్మలను తొలగించాలి

### వాహనదారులకు ఇబ్బందికరంగా చెట్ల కొమ్మలు

### ప్రజా ప్రతినిధులు,అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మీదికి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలి





అక్షర విజేత, తాండూరు
బషీరాబాద్ పరిధిలోని జీవన్గి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కల తో పాటు చెట్ల కొమ్మలుశనివారం వాహన దారులకు ఇబ్బందికరంగా మారిన పిచ్చి మొక్కల తో పాటు చెట్ల కొమ్మలను తొలగించాలి. అని శనివారం తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.బషీరాబాద్ నుండి జీవన్గి, రోడ్డు మార్గంలో గన్వర్ ,గేట్ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు కొమ్మలు దట్టంగా పెరిగి వాహనదారులకు మూల మలుపు లో ఉన్న ఈ చెట్ల కొమ్మలు ఎదురుగా వస్తున్న వాహనాన్ని గమనించ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గన్వర్, క్యాద్గిరా, జీవన్గి , గ్రామ ప్రజలకు.ఇబ్బందికరంగా మారాయని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.
ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని రోడ్డు మీదికి పిచ్చి మొక్కలు తో పాటు చెట్ల కొమ్ములను వెంటనే తొలగించాలని. వాహనదారులు ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మురికి కాలువ పక్కన పసికందు మృతదేహం లభ్యం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతనిధి : నగరంలోని సుబాష్ నగర్ జెడ్పి కార్యాలయం పక్కన గల గల్లీలో (పాముల బస్తి) శనివారం ఉదయం మురికి కాలువ పక్కన ఒక పసికందు మృతదేహం లభ్యమైందని సమాచారం రావడంతో పోలీసులు మృతదేహన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించామని సిఐ నరహరి, మూడవ టౌన్ ఎస్ఎహ్ఓ ప్రవీణ్ లు తెలిపారు. గత నాలుగైదు రోజుల క్రితం నుండి శనివారం వరకు ఎవరైనా మహిళ ప్రసవించి ఉండి, తన ఆడ పసికందును సుబాష్ నగర్ జెడ్పి ప్రక్కన గల గల్లీలో పారవేసి ఉన్నట్లు ఎవరికైనా సమాచారం ఉన్నట్లైతే, ఈ క్రింద తెలుపబడిన ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఎస్ఐ 3వ టౌన్ 8712659839, సిఐ టౌన్ 8712659836, ఏసిపి నిజామాబాద్ 8712659807.

## మినీ వాటర్ ట్యాంక్ కు శంకుస్థాపన



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : భీంగల్ మండలం దేవక్కపేట్ గ్రామంలోని హారిసింగ్ నాయక్ తండాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల డబ్బులతో నిర్మిస్తున్న మినీ వాటర్ ట్యాంక్ కు శనివారం డిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ప్రజలు ఎదుర్కుంటున్న తాగునీటి ఇబ్బందులను చూసి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక మినీ వాటర్ ట్యాంక్ ను నిర్మిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఆలోచించి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంత డబ్బులతో మినీ వాటర్ ట్యాంక్ ను నిర్మించడానికి పూనుకున్నారు. ప్రభుత్వమే కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సొంతగా ప్రజలకు సేవ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా దేవక్కపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ఆయన అభినందించారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ ప్రజలకు కావాల్సిన పనులను చేయాలని కోరారు. దేవక్కపెట్ గ్రామం కాంగ్రెస్ కార్యకర్తలు నిజామాబాద్ జిల్లాలో అన్ని గ్రామాల కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారని వారి సేవలను మానాల మోహన్ రెడ్డి కొనియాడారు. అదేవిధంగా మిని ట్యాంక్ నిర్మాణంలో పాలుపంచుకున్న డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ అరికెళ్ల సాయిలు, మండల జనరల్ సెక్రెటరీ మాలావత్ రవి, శ్రావణ్, మాజీ గ్రామ అధ్యక్షుడు బొట్ల నరసయ్య, బాణావత్ రవి, మోహన్, అరికిల్ల సురేష్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ అంటేనే అవినీతికి కేరఫ్ అడ్రస్ గా మారింది

### -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : మున్సిపల్ లో ఒక్క శాఖ అని కాదు అన్ని శాఖల్లో అవినీతి మాయం అయ్యాయని, కార్పొరేషన్ అంటేనే అవినీతికి కేరఫ్ అడ్రస్ గా మారిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ కార్పొరేషన్ పదవి కాలం ముగిసి మళ్లీ కొత్త పాలక వర్గాన్ని ఎన్నుకునే సమయం దగ్గరకు వస్తున్నా, మున్సిపల్ సాధించిన అభివృద్ధి శూన్యమని, గత 10 ఏళ్ల పరిపాలన మొత్తం అవినీతి, అక్రమాలు, అరాచకాలతో నడిసిందని, నిజామాబాద్ కార్పొరేషన్ అంటేనే అవినీతికి కేరఫ్ అడ్రస్ గా మారిందని, మున్సిపల్ లో ఒక్క శాఖ అని కాదు అన్ని శాఖల్లో అవినీతి మాయం అయ్యాయని ఆయన ఆరోపించారు. శానిటేషన్ నుండి మొదలు పెడితే టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, ఇంజనీరింగ్ ఇలా అన్ని శాఖల్లో అవినీతి జరుగుతుందని, బడ్జెట్ చూస్తే కోట్ల రూపాయలు కేటాయింపు ఉందని, కానీ పనులు జరుగుతలేవన్నారు. శానిటేషన్ అండ్ హెల్త్ లో వందల మంది కార్మికులు ఉన్న డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని, అవినీతి అధికారులకు ఏటిఎం గా మారిన పరిస్థితి ఉందని, రాబోయేది వర్షాకాలంలోతట్టు ప్రాంతాలు, స్టమ్ వాటర్, గురించి ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారని ప్రశ్నిస్తూ సంబంధిత అధికారులు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్పొరేషన్ పరిధిలో అనేక కబ్జాలు తన దృష్టికి వస్తున్నాయని, ప్రభుత్వ స్థలాల కబ్జాలే కాకుండా చివరికి చెరువులను కూడా కబ్జా చేస్తున్నారని, నాగారంలో ఉన్న బొందెం చెరువు, అర్సపల్లి లో ఉన్న రామార్తి చేరువు వాటి పైన ఇరిగేషన్ శాఖ ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని, వెంటనే నగరంలో కబ్జాలు అరికట్టాలని సూచించారు. మున్సిపల్ శాఖలల్లో ఉద్యోగ విరమణ చేసిన వారిని మళ్లీ విధుల్లోకి తీసుకోవడంపై అంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో ఉన్న పాలన అధికారులు ఇప్పటికైనా ప్రజా సమస్యలపైన, పాలన పైన దృష్టి పెట్టలని నిజామాబాద్ కార్పొరేషన్ అంటే అవినీతికి కేరాఫ్ అనే అడ్రస్ ను మారే విధంగా పని చేయాలనీ, లేదంటే ఖచ్చితంగా కార్పొరేషన్ లో ఉన్న అవినీతిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే విచారణ కమిటీ వేసి నిజామాబాద్ మున్సిపల్ ప్రక్షాళన చేస్తామని ఆయన అన్నారు. నిజామాబాద్ అర్బన్ అభివృద్ధి తన లక్ష్యమని, నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా చేయాలనే లక్ష్యం కూడా పెట్టుకున్నమని, ఎంపీ ద్వారా బిజెపి కేంద్ర మంత్రుల సహాయంతో తప్పకుండ నిజామాబాద్ కు స్మార్ట్ సిటీ తీసుకోవస్తామని అన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
ఆదివారం జూన్ 23,2024
హైదరాబాద్

## ఆధ్యాత్మికురాలు కిష్టమ్మ కు కన్నీటి వీడ్కోలు



అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండలం జేపల్లి గ్రామ పంచయతీకి చెందిన గ్రామ వాస్తవ్యులు,ప్రముఖ ఆధ్యాత్మికరాలు కిష్టమ్మ (74) స్వగృహంలో మృతి చెంది న విషయం తెలిసిందే.ఆమె అంత్యక్రియలు శనివారం రోజున కుమారుడు బసవలింగం కుటుంబ సాంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.మృతురాలు ఎన్నో దశాబ్దాలుగా రేణుకా భక్తురాలుగా ఇంటిలో భారీ పూజలు చేయటంతో పాటు బోనాలు వేడు కల్లో రేణుకా ఎల్లమ్మ సిగాంతో ఊ రేగింపులో నడిచేవారు.ఆమె మృత దేహానికి శనివారం గ్రామంలోని ప్రజలు తరలి వచ్చి నివాళులు అర్పించి కట్టతడిపెట్టారు.పలువురు ఆమెతో తమకున్న అభిమానాన్ని గుర్తుచేసుకొంటూ కన్నీటి పర్యంతం అయ్యారు.మాజీ ఎంపీటీసీ కాంగ్రె స్ సీనియర్ నాయకులు నూర్పాల్ నాయక్,మాజీ వార్డు సభ్యులు వెల్జాల్ వెంకటేష్, మల్లెపాకుల అరవింద్,మల్లెపాకుల శేఖర్,గ్రామప్రజలు,పలువురు నివాళులు అర్పిం చినవారిలో ఉన్నారు.

## పేదలకు అందుబాటులో వైద్య శిబిరాలు



అక్షర విజేత కొండపాక :
గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం కోసం క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజ్ డైరెక్టర్విమల థామస్ అన్నారు. కొండపాక మండలం మర్పడగలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు తాసిల్దార్ దిలీప్ నాయక్ పాల్గొని పర్యవేక్షించారు ఈ సందర్భంగా మెడికల్ కాలేజ్ డైరెక్టర్ విమల థామస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే ఉచిత మందులను వైద్య పరీక్షలను చేరాలనే ముఖ్య ఉద్దేశంతోనే గ్రామాలలో క్యాంపులునిర్వహిస్తున్నా మన్నారు. మర్పడగ గ్రామాన్ని సిద్దిపేట మెడికల్ కాలేజ్ విద్యార్థులచే దత్తత తీసుకొని ఆరోగ్య పరీక్షలు అందేలా చూసస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.సిద్దిపేట వైద్య కళాశాల తరపున ప్రతి సంవత్సరం ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుంటూ వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంజనేయులు, రాజిరెడ్డి, కొండపాక పిహెచ్ సి వైద్యులు శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు ఉదయం 6 గంటల 30 నిమిషాలకు యోగా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు యోగాకు సంబంధించిన గురువులు విచ్చేసి యోగా గురించి వివరించినారు. ఆసనాలు వేయడం జరిగినది. అనంతరం అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, యోగాతో శారీరిక, మానసిక, ఒత్తిడి నుండి ఎంతో ప్రయోజనం ఉంటుందని, వీటిపై అవగాహన పెంచుకోవడం కోసం ప్రతి ఒక్కరు ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని, శ్వాస వ్యాయామాలతో కూడుకొని మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని ఆందోళనను తగ్గించి వారిని నిరాశ నిస్పృహలనుండి బయటకు తీసుకు రావడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖంలో ఎంతో తేజస్ ఉంటుందని, ఉదయం ఒక గంట పాటు యోగ చేయడం వల్ల ఆ రోజంతా మనం ఎంతో ఉల్లాసంగా ఉంటామని కాబట్టి ప్రతి ఒక్కరూ యోగ కానీ, క్రీడలు కానీ, వాకింగ్ తప్పనిసరి చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సమాజసేవలో ముందుంటూ, క్రీడాకారులకు కళాకారులకు విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. అనంతరం వాసవి క్లబ్ సభ్యులు యోగ గురువులను సన్మానించినారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్ ,భాస్కర్ రెడ్డి, పీజే శాంసన్, తాళ్ల సురేష్ ,డాన్స్ మాస్టర్ క్రాంతి, పులిపాటి భాస్కర్, కరాటే మాస్టర్ శ్రీను, విద్యార్థి సంఘం నాయకులు ఆంజనేయులు, బాలు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సిబ్బంది పి ఈ టి రజిత, డాన్స్ మాస్టర్ జగన్, రామచందర్ షటిల్ ప్లేయర్స్ జగదీష్, నారాయణ, గంగరాజు, సముద్రాల వెంకన్న, యోగ గురువులు అర్జున్ రెడ్డి, కృష్ణయ్య, మల్లేష్, జగదీశ్వర్, బ్రహ్మాచారి, వెంకటనారాయణ, వాసవి క్లబ్ సభ్యులు నీల బిక్షమయ్య , విజయ పి ఈ టి, శిరీష, పద్మ, విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు

## ఏదేమైనా మళ్లీ నేనే వస్తా!

### -పాత పోస్టింగుల కోసం పోలీసు అధికారుల ప్రయత్నాలు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక పోలీసు శాఖలో పలువురు ఎస్సైలు, ఇన్ స్పెక్టర్లు ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలతో నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ పోలీస్ స్టేషన్ లలో పోస్టింగ్ లు పొందారు. కొద్ది రోజులకే లోక్సభ ఎన్నికలు రావడంతో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఎస్.హెచ్.ఓ లకు మళ్లీ బదిలీలు జరిగాయి. కొంతమంది ఏసీపీలకు సైతం స్థాన చలనం కలిగింది. వారి స్థానంలో ఇతరులు వచ్చారు. ఇటీవల లోక్సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తి కావడంతో తిరిగి తమ పోస్టింగ్ లు తమకు ఇవ్వాలని కోరుతూ పలువురు పోలీసు అధికారులు ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న పోలీసు అదికారులు కొందరు ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లి అడిగినంత ముట్టజెప్పి, ఆదాయం ఎక్కువగా ఉండే పోలీస్ స్టేషన్ లో పోస్టింగులు ఇప్పించుకున్నారు. ఆ పోస్టులో నెల రోజులు కూడా ఉండక ముందే లోక్ సభ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో భాగంగా బదిలీ అయ్యారు. ఇప్పుడు ఓట్ల లెక్కింపు కూడా పూర్తయింది. ఇప్పటికే ప్రభుత్వం ఎస్పీల బదిలీలు చేపట్టింది. దీంతో ఎస్సై, ఇన్స్ పెక్టర్ తిరిగి తమ పోస్టులు దక్కించుకోవడం కోసం ఆయా పోలీసు అధి కారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. లేదంటే పోస్టింగ్ కోసం ఖర్చు చేసిన లక్షల రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. కొందరు ఒక అడుగు ముందుకేసి ఇప్పటికే పోస్టింగ్ లో ఉన్న అధికారుల వద్దకు వెళ్లి, ఆ సీటు కోసం తాను పెట్టిన ఖర్చు తనకు ఇచ్చేసి మీరే ఉండండి అంటూ ఒప్పందం కూడా చేసుకుంటున్నట్లు సమాచారం.


## ధరణి సమస్యలపై రైతులతో ఎమ్మెల్యే, కలెక్టర్ ముఖాముఖి

### సత్వరమే సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : భూ సంబంధిత అంశాలపై ధరణి కింద దరఖాస్తులు చేసుకున్న రైతుల సమస్యలను పరిష్కరించాలనే కృత నిశ్చయంతో బోధన్ నియోజకవర్గ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే, కలెక్టర్, క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శనివారం నవీపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులతో ఎమ్మెల్యే, కలెక్టర్ ముఖాముఖిగా భేటీ అయ్యారు. ఒక్కో రైతు వారీగా సమస్యలను అడిగి తెలుసుకుని, అందుకు గల కారణాల గురించి అధికారులను ఆరా తీశారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన జరపాలని ఆదేశించారు. అర్హత కలిగిన వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తూ, వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికను ఆర్డీఓ లాగిన్ కు ఫార్వార్డ్ చేయాలని సూచించారు. వారం వ్యవధిలో అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని గడువు విధించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, నిబంధనలకు అనుగుణంగా అర్హతలు కలిగి ఉన్న ప్రతి రైతుకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని రైతులకు భరోసా కల్పించారు. ఈ దిశగా అధికారులను సన్నద్ధం చేసి, యుద్ధప్రాతిపదికన ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించేలా కృషి చేస్తున్నామని అన్నారు. వివిధ కారణాలతో పెండింగ్ లో ఉంచిన ధరణి దరఖాస్తులను వెంటనే నిశిత పరిశీలన జరిపి అర్హులైన రైతులకు పట్టా పాస్ బుక్కులు, సక్సేషన్, నాలా కన్వర్షన్, ఖాతా మెర్జింగ్, పాస్ పుస్తకాలలో డేటా కరెక్షన్ వంటి సమస్యలను పరిష్కరించేలా అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగిందన్నారు. రైతులతో భేటీలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎంపిపి ఎస్.శ్రీనివాస్, నవీపేట తహసీల్దార్ నారాయణ, ఎంపిడిఓ నాగనాథ్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## నూతన హాస్పటల్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన సీఈవో



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లలపాడు పాత ప్రభుత్వ హాస్పటల్ ప్రాంగణంలో నిర్మిస్తున్న నూతన ఆస్పటల్ భవన నిర్మాణ పనులను జిల్లా సీఈవో వినోద్ కుమార్ శనివారం సందర్శించారు .ఆయన కొత్త బిల్డింగ్ నిర్మాణ పాలనను సిబ్బందితో కలిసి పరిశీలించారు. గుత్తేదారు మిగిలి ఉన్న పనులను వేగవంతం చేసి డిపార్ట్మెంట్కు అందజేయాలని పేర్కొన్నారు నిర్మాణ పనులు సంతృప్తిగా ఉన్నాయని ఆనందం వెలిబుచ్చారు అనంతరం రోగులను వైద్య సదుపాయాలు ఎలా అందుతున్నాయ ని ప్రశ్నించారు వైద్యశాలలో వైద్యుల కొరత ఉన్నదని వెంటనే సిబ్బందిని నియమించాలని గ్రామస్తులు సీఈఓ ను కోరారు. కార్యక్రమంలో గుత్తేదారు అనుమోలు వెంకట కృష్ణారావు, కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి,వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

### నిఘా పెంచుతామన్న ఎస్పీ





అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
గద్వాలలో వరుస దొంగతనాలతో బాధిత ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారు. కష్టపడి సంపాదించిన సొమ్ము, డబ్బులు రాత్రికి రాత్రే దొంగలు మాయం చేస్తుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.బిడ్డల పెండ్లి కోసం, ఉన్నత చదువు చదివించడం కోసం దాచుకున్న డబ్బు ఇలా దొంగల పాలు అవుతుండడంతో భాదిత కుటుంబాలు కన్నీటి పర్యంతం అవుతున్నారు. చిరు వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు సంపాదించి దాచుకున్న డబ్బు మాయం అవుతుండడంతో కుటుంబాలు ఛిద్రం అవుతున్నాయి. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితం మాత్రం శూన్యం.గద్వాల జిల్లా కేంద్రం అటు ఆంధ్రప్రదేశ్, ఇటు కర్ణాటక సరిహద్దు ప్రాంతంగా వుండడంతో దొంగలకు అనువుగా మారింది ఈ ప్రాంతం. ఇక్కడ నుండి అనేక చోట్లకు రైలు, రోడ్డు రవాణా సౌకర్యం కూడా వుండడంతో దొంగలకు దొంగతనం సులువుగా మారింది. గద్వాల నగరాన్ని గత కొన్ని నెలలుగా దొంగతనాలు చేస్తున్న దొంగలు ప్రజలకు భయాన్ని సృష్టిస్తున్నాయి. ఇల్లు వదిలి బయటకు పోవాలంటేనే ప్రజలు జంకుతున్నారు. నగరంలో నేరాల అదుపు చేసేందుకు పోలీసులు లక్షల రూపాయలు ఖర్చు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన వాటి పనితీరు సవ్యంగా లేదు. ఆఖరికి పోలీసులు ఆటో పెట్టి మైకుల ద్వారా ప్రజలకు దొంగతనాలు జరుగుతున్నాయి. జాగ్రత్త అని చెప్పే పరిస్థితి జిల్లా కేంద్ర ప్రజలకు దాపురించింది.

ఈ సంవత్సరం జిల్లా కేంద్రంలో అనేక సంఘటనలు జరిగాయి. జనవరి మాసంలో పాత హౌసింగ్ బోర్డుకి చెందిన శ్రీనివాస శాస్త్రి ఇంట్లో మూడు తులాల బంగారం, వెండి దొంగతనం జరిగింది. మార్చ్ మాసంలో పెండ్లి ఫంక్షన్ హాల్ లో ఏకంగా 29 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. లింగం బాగ్ కాలనిలో రాజేష్ అనే వ్యాపారి ఇంట్లో 40 తులాల బంగారం, 10 లక్షల నగదు అపహరించారు. పాండురంగ స్వామి దేవాలయం వద్ద వైద్యం కోసం ఇల్లు తాళం వేసి వెళ్ళగా దొంగలు 15 తులాల బంగారం, 15 తులాల వెండి, 3.50 లక్షల నగదు అపహరించారు. ఇటిక్యాల పోలీసు స్టేషన్ కు సంభందించిన పెట్రోలింగ్ వాహనాన్ని జాతీయ రహదారి ట్రాఫిక్ నియంత్రించేందుకు పక్కకు ఆపగా పోలీసుల కన్ను గప్పి వాహనాన్ని ఎత్తుకెళ్లి కోదండపూర్ వద్ద పెట్రోల్ బంక్ లో వదిలి వెళ్ళారు. జిల్లా కేంద్రంలో రద్దీగా వుండే ప్రాంతంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏటీఎం మిషన్ ను దొంగలు పగులగొట్టారు. జిల్లాలో వున్న ప్రముఖ దేవాలయాల హుండీలని పగులగొట్టి దొంగలు హుండీలో వున్న నగదును ఎత్తుకెళ్లారు. రెండో రైల్వే గేట్ సమీపంలో ఉన్న కిరణ షాప్ లో దొంగతనం ఇలా అనేక సంఘటనలు గద్వాల కేంద్రంలో వరుసుగా జరుగుతున్నాయి. ఇప్పటికైనా పోలీసులు గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల సొమ్ముకు భద్రత కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు వివరణ
జిల్లా కేంద్రంలోనే ఎక్కువుగా జరుగుతున్న దొంగతనాల పై పగలు, రాత్రి సమయంలో గస్తీ పెంచుతాము. నగరంలో మల్టీ జోన్ గా విభజించి ఏరియా వారిగా పోలీస్ వ్యవస్థను పెంచి నేరాలను అదుపులోకి తీసుకవస్తాము. ప్రజలు కూడా అప్రమతంగా ఉండి వేరే ప్రాంతాలకు వెళ్లే టప్పుడు సంభందించిన పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు తెలిపారు. నగరంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి దొంగతనాలు జరుగకుండా చర్యలు చేపడుతామని తెలిపారు.



విజేత
ఆదివారం జూన్ 23,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION


## ముగిసిన సమావేశం మండల సర్వసభ్య సమావేశం.

### హాజరు కాని పలుశాఖల అధికారులు.



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం సర్వసభ్య సమావేశం ఇక ముగిసింది. ఎంపీటీసీ సభ్యుల పదవీకాలం ఈనెలతో ముగియడం తో జరిగిన సర్వసభ్య సమావేశం ఇక ముగిసింది. ఈ సందర్భంగా శనివారం రామాయంపేట మండల కార్యాలయంలో చివరి సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీపీ బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ట్రాన్స్కో నిర్లక్ష్యంపై నిలదీసిన తొనిగండ్ల ఎంపీటీసీ నాగులు 200 యూనిట్ల ఉచిత కరెంటు పై ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులకు అత్యధిక కరెంట్ బిల్లు రావడం జరుగుతుందని ఆయన అన్నారు దీనిపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ట్రాన్స్కో అధికారులనుఆయన ప్రశ్నించారు ఈ విషయంపై రామాయంపేట ట్రాన్స్కో ఏ ఈ పెంటయ్య నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన వెబ్సైట్ ఇంతవరకు ఓపెన్ కాలేదని తెలిపారు వెబ్సైట్ ప్రారంభం కాగానే సమస్యలని తీరిపోతాయని ఆయన అన్నారు ఎంపీటీసీ నాగులు మాత్రం అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు ప్రభుత్వం ఇచ్చిన మాటను పెడుతున్న పట్టిస్తున్నారని ఆయన అన్నారు అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వాన్ని కూడా చెడ్డ పేరు వస్తుందని అందుకే ఇండ్లకు రైతులకు అధిక బిల్లు రాకుండా వెంటనే వెబ్సైట్ ద్వారా ఉచిత కరెంటు 200 యూనిట్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు రామాయంపేట మండలంలో 150 పైగా చెరువులు కుంటలు ఉన్నాయని వాటి మరమ్మత్తులకు ఎటువంటి అవసరం లేదని ఇరిగేషన్ ఏఈ కుషాల్ తెలిపారు సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని కుంటలకు చెర్లకు కట్టెలు ప్రతిష్టంగా ఉన్నాయని మిషన్ కాకతీయ ద్వారా ఏర్పాటు చేయడం వల్ల వర్షాల వల్ల విపత్తుల ఏర్పడ్డ నీటిపారుదల శాఖ అప్రమత్తంగా ఉందని ఆయన అన్నారు మండలంలోని అన్ని చేర్లకు కూడా కుంటలకు ఎలాంటి బుంగలు కట్టలు తెగిన దాఖలాలు లేవని వర్షాలు పడే ఎటువంటి ప్రమాదం జరగదని నీరు చెరువులో నిల్వ ఉంటుందని అని ఏ ఈ కుషాల్ అన్నారు మండలంలోని ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరిప్రియ మాట్లాడుతూ మండల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలకు పౌష్టికాహారాన్ని చిన్నపిల్లల కోసం అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే గర్భవతులకు బాలింతలకు సైతం పౌష్టికాహారం అందజేస్తున్నాం అనితెలిపారు చివరి సర్వ సమావేశానికి సమావేశానికి ఎక్సైజ్ శాఖ ఆర్టీసీ అటవీశాఖ హాజరు కాలేదు చెప్తారు మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బిక్షపతి తో పాటు వైసిపి స్రవంతి ఎంపీడీవో సాజిలోద్దిన్ రామాయంపేట మండల ఆర్ ఐ రాజు ఆయా గ్రామాల ఎంపిటిసి సభ్యులు పంచాయతీ సెక్రెటరీ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

## వాహనదారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ట్యాక్సీని వెంటనే చెల్లించాలి.

### రోడ్డు రవాణా అధికారి శ్రీనివాసరావు సూచించారు.



అక్షరవిజేత.రామాయంపేట
మెదక్ జిల్లా రామయంపేట మండలం వాహనదారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్సీని చెల్లించాలని మెదక్ రోడ్డు రవాణా అధికారి శ్రీనివాసరావు సూచించారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట శివారులో శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. టాక్సీ పెండింగ్ ఉన్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనంపై వెళ్లే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని వారికి సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని ఆయన అన్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి

### రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



అక్షర విజేత మరిపెడ:–
శనివారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అద్యక్షతన ముఖ్య అతిదిగా రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పాల్వాయి రాం మెహన్ రెడ్డి లతో కలిసి సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సమస్యలను పరిష్కరించేలా సమీక్షలు నిర్వహించి, టార్గెట్ లను నిర్దేశించుకొని పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు న్యాయంగా లబ్ధిదారులకు అందేలా, స్మార్ట్ గా ఆలోచించి టెక్నికల్ గా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఉత్తమ విద్యను అందించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో మత్తు పదార్థాల పై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఐ.టి.డి.ఏ పరిధిలోని మండలం కేంద్రాలలో గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలో చుట్టు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని, రోజు వారీగా హాస్టళ్లను తనిఖీ చేయాలని , అదేవిధంగా ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించి విద్యాబోధన, నాణ్యమైన భోజనం అందించాలని, సరకుల అక్రమ రవాణా జరుగకుండా కఠినంగా వ్యవహరించి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలపై దృష్టి సారించి జిల్లాలోని టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని, ఎరువుల, విత్తనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా సాంక్షన్ అయి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ఎక్కువగా పెండింగ్ ఉన్న పనులలో కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. కల్వర్టు నిర్మాణ పనులకు ఆటంకం కలుగకుండా ఫారెస్టు డిపార్ట్మెంట్ సమన్వయం తో పనుల పూర్తికి సహకరించాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ పాఠశాలల్లో పరిశుభ్ర వాతావరణం, నాణ్యమైన ఆహారం పిల్లలకు అందించాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల ద్వారా మొక్కలు అందుబాటులో ఉంచుకొని, గ్రామానికి చివరలో పండ్ల మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళ ఆర్థికాభివృద్ధి కోసం మహిళా సంఘాలకు ప్రభుత్వం ద్వారా ఆమోదించిన యూనిట్లకు బెనిఫిషరీస్ గుర్తింపు త్వరగా జరగాలని అన్నారు. జిల్లాలో మహిళా క్యా%శీ%టీన్ లను ప్రారంభించడానికి అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. మహిళల ఆర్దికాభివృద్ధికి తోడ్పడేందుకు వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అధికారులు అందించాలన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, నిరంతరం గస్తీ నిర్వహించాలని, గంజాయి కేంద్రాలను గుర్తించాలని అన్నారు. చిన్న పిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులకు సూచించారు.ఎం.పి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, గవర్నమెంట్ దవాఖాన కు వచ్చే రోగులతో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, డాక్టర్లు పేషేంట్లకు జబ్బులకు తగ్గట్టుగా మందులుగాని, ట్రీట్మెంట్ గాని ఇవ్వాలని మోతాదుకు మించి డోసు ఇవ్వకూడదని అన్నారు. అధికారులు స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టాలని, తనిఖీలు నిర్వహించాలని, మేల్, ఫీమేల్ నిష్పత్తి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని పలు మండలాలో ట్రాన్స్కో అధికారులు వ్రేలాడే కరెంటు తీగలను సరిచేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ప్రమాదవశాత్తు జరిగే మరణాలను నివారించాలని, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఏమేమి పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో అవగాహన కల్పించాలని, భూ పరీక్షల నమూనాలను సేకరించాలని అన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి స్కీం ఎక్కువ మందికి లబ్దిచేకూరేలా చూడాలని మంత్రిని కోరారు.ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూఅధికారులు సామాజిక భాద్యతో పనిచేయాలని విద్య, వైద్యంపై నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చాలన్నారు. రౌడీ షీటర్లపై, భూకబ్జా దారులపై ఉక్కుపాదం మోపాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా లో క్రైమ్ రేటును తగ్గించాలని అన్నారు.మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గ్రామాల్లో నర్సరీలలో ఉన్నటువంటి పండ్ల మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ అవసరాలకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అవసమైన పనులను చేపట్టాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామానికి అవసరమైన పనులను ఆమోదించి పనిచేయాలని అన్నారు. జిల్లాలో సికిల్ సెల్ వ్యాధి బారిన పడిన వారిని ప్రత్యేక దృష్టితో తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పరచాలని అన్నారు. గ్రామాల్లో క్యా%శీ%పు లను నిర్వహించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్యులు హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్డులకు ఆరోగ్య పరమైన పలు సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గ్రామాలలో వర్షాకాల ప్రభావం వలన ప్రజలు జబ్బుల బారిన పడకుండా అధికారులు త్రాగునీరు, పరిశుభ్రతపై ద్రుష్టి సారించాలని మండల వైద్య కేంద్రాలలో ఎప్పటికప్పుడు అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా వైద్యాధికారులు చూసుకోవాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా లోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల చదువుపట్ల ప్రత్యేక దృష్టి సారించామని, ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అన్ని మౌలికమైన,వసతులతో కూడిన విద్యా బోధన, పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, జిల్లాలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తమంగా వచ్చాయని, అదే విధంగా పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగిందని, మహిళల ఆర్థిక అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించామని, అంగన్ వాడీ లు, నర్సరీలలో పండ్ల చెట్లను పెంచేలా చర్యలు తీసుకుంటామని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని, గ్రామాలలో ప్రత్యేక అధికారులతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ బత్తిని విశాల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్పీ ఇంచార్జి సీ.ఈ.ఓ నర్మద, పంచాయతీ రాజ్ ఎస్.ఈ సురేష్ వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు అధైర్య పడవద్దు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమాన్ సండే



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
,,,, ప్రభుత్వం లేదని ప్రజాప్రతినిధులందరూ కాంగ్రెస్ వైపు మగ్గుచూపుతున్నారని కార్యకర్తలు అధైర్య పడవద్దని కెసిఆర్ ప్రభుత్వము మళ్లీ వస్తుందని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమాన్ సిందే తెలిపారు శనివారం నిజాంసాగర్ మండలం మల్లూరు గ్రామంలో టిఆర్ఎస్ సభ్యత్వం పొంది అకాలంగా మృతి చెందిన గొల్ల వీరప్ప కోటగిరి రవి కుటుంబాలకు పార్టీ ఇన్సూరెన్స్ పథకం కింద రెండేసి లక్షల రూపాయల చొప్పున ఇరువురి కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే హనుమాన్ సిండే మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాజు అందజేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి పథకాలు చేపట్టారని ఆయన అన్నారు చుక్కల ఎమ్ జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమాన్ సండే తాను పార్టీని వీడేది లేదని సచ్చినా బతికినా టిఆర్ఎస్ లోనే ఉంటానని తనకు పిడికెడు పువ్వలేని రోజు ఎవరు ముందుకు రాలేరని కెసిఆర్ పుణ్యం వల్లనే రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆయన అన్నారు ఎవ్వరు ఆదరించని రోజు నియోజకవర్గ ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలుపొందించిన ప్రజల వద్దకే వెళ్లి పోని పార్టీని మరోకుంటా ఉంటానని ఆయన అన్నారు తన చిన్నప్రాయంలో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేసిన అప్పట్లో నాకు ఓటు రాలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీకి తాను ఎప్పుడు కూడా భద్ర శత్రువు నేనని ఆయన అన్నాడు ఓటు హక్కు వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీకి ఎన్నడూ కూడా ఓటు వేయలేదని ఆయన అన్నారు నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటూ సమస్యల కోసం ఉద్యమించి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో రైతులు ప్రజలు ఎవరు తృప్తిగా లేరని ఆయన అన్నారు ప్రజలే దేవుళ్ళుగా భావించి ప్రజాసేసుకు ఎప్పుడు కృషి చేస్తానని ఆయన అన్నారు తెరాస కార్యకర్తలకు తెరాస పార్టీ ఎప్పుడు అండగానే ఉంటుందని ఆయన అన్నారు తెరాస పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాదవ చనిపోతే రెండు లక్షల రూపాయల చొప్పున అందిస్తున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు ప్రజల కోసం అభివృద్ధి కోసం ఆరు విషయాలను కృషి చేసిన కేసీఆర్ కు ప్రతి ఒక్కరు రుణపడి ఉన్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాజు ఎంపీపీ జ్యోతి దుర్గారెడ్డి వైసీపీ మనోహర్ మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రమేష్ గౌడ్ మాజీ సర్పంచులు అంజయ్య సంగమేశ్వర్ గౌడ్ బేగారి రాజు మాజీ ఎం సి ఉపాధ్యక్షులు ల విట్టల్ విండో చైర్మన్ కళ్యాణి విట్టల్ రెడ్డి నాయకులు సత్యనారాయణ నారాయణ వెంకటేశం శ్రీకాంత్ రెడ్డి దేవేందర్ రెడ్డి ప్రకాష్ తదితరులు ఉన్నారు

## పేద ప్రజల సంక్షేమం కోసం లైన్స్ క్లబ్



అక్షర విజేత మందమర్రి
శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో మందమరి లైన్స్ క్లబ్ మరియు కళ్యాణి కానీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పెషల్ బి ఓ డి కార్యక్రమం లైన్స్ క్లబ్ డిస్టిక్ చైర్మన్ మరియు ప్రోగ్రాం చైర్మన్ సోతుకు సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ అనుమండ్ల రాజి రెడ్డి హాజరై మాట్లాడుతూ. మందమరి లైన్స్ క్లబ్ స్థాపించి 13 సంవత్సరాలు, కళ్యాణి కని క్లబ్బు స్థాపించి 3 సంవత్సరాలు అవుతోంది అని ఈ రెండు క్లబ్బులు కలిసి పేద ప్రజలకు చేస్తున్న సేవలను అభినదీస్తూ మరింత సేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని పేర్కొన్నారు.లైన్స్ క్లబ్ గురించి అవగాహన కల్పిస్తూ సభ్యత్వ నమోదును మరింత పెంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి సి ఎస్ వెంకటరామిరెడ్డి,దుద్దిల్ల నారాయణ రావు,రీజియన్ చైర్మన్ చెవిటి సుదర్శన్, జేసీ చైర్మన్ ఆడేపు తిరుపతి, డిస్టిక్ చైర్మన్ పోలు శ్రీనివాస్,మందమరి క్లబ్ అధ్యక్షులు ఆగుల్ల తిరుపతి, సెక్రటరీ కొక్కుల మధు,ట్రెజరర్ తవుటం శ్రీనివాస్,కొట్ల అనిత, సోతుకు రత్న జానకి, కళ్యాణి కానీ అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, సెక్రటరీ నామిని ముత్తయ్య, ట్రెజరర్ సకినాల శంకర్, డొక్కు శ్రీనివాసరావు, పూసల వెంకటరత్నం, సిహెచ్ సుదర్శన్, తాడికొండ లూథర్, బింగి రాజన్న,ఎక్కేటి రాజమౌళి, కొక్కుల కేదారి,చిప్ప సత్యనారాయణ,ఎండి జాకీర్,ఎండి ఇసాక్, చిదురాల సతీష్ తదితరులు పాల్గొన్నారు,

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
STAY CONNECTED
విజేత
ఆదివారం జూన్ 23,2024
హైదరాబాద్

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



అక్షరవిజేత, దేవరకొండ

చందంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు జర్పుల బద్య నాయక్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బద్యా నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఒకే దఫా రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమన్నారు. ఈ సంతోషకరమైన వార్తతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రైతులు జేజేలు పలుకుతున్నారని వ్యవసాయం దండగ అనే సందర్భం నుండి వ్యవసాయం పండుగల చేసుకునే విధంగా సీఎం చేశారన్నారు. రైతులు అభివృద్ధి చెందేవిధంగా ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు. చందంపేట మండల రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో అప్షన్ సభ్యులు సాదిక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రాథోడ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమ్మి నాయక్, స్థానిక ఎంపిటిసి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండు నాయక్, తిరుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల రాములు, యువజన కాంగ్రెస్ నాయకులు పగిళ్ల శివప్రసాద్, నాసిర్, భాస్కర్, నక్క నరసింహ, షద్దు, జ్యోషి, మాజీ ఉప సర్పంచ్ శక్రూ నాయక్, బాబు రామ్,రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అమ్మో టమాటలా

### కిలో 100 అంట అమ్మ



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణంలో శుక్రవారం జరిగే వారసంతలో కూరగాయల కోసం వెళ్లిన వారు టమోటాల రేటు తెలుసుకొని షాక్ అయ్యారు కిలో 100 రూపాయలు అని చెప్పారు టమోటాలతో పాటు మిగతా కూరగాయలు బీరకాయలు క్యాప్సికములు క్యారెట్లు అన్ని రకాల కూరగాయలు 80 నుంచి 100 రూపాయలు చెప్పారు 500 రూపాయలతో వారానికి సరిపడా 10 రకాల కూరగాయలు తీసుకుందామని వెళ్తే అన్ని కూరగాయలు వచ్చేట్టు లేవని ఒకటి రెండు రకాల కూరగాయలకే సరిపెట్టుకోవాల్సి వచ్చింది ఈ వారం రోజులలోనే కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోయాయి పంట దిగుబడి లేక ధరలు పెరిగాయని అనుకుంటున్నారు ఏది ఏమైనా పెరిగిన కూరగాయల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి

## లాల్ కోట లో ఘనంగా ఎరుగక పౌర్ణమి...





అక్షర విజేత, మరికల్/ ధన్వాడ:

లాల్కోట: శనివారం సాయంత్రం లాల్కోట గ్రామంలో ఏరువాక పౌర్ణమి చాలా కనుల పండుగగా జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు పెద్దలు, ఎద్దులకు రంగులు వేసి అలంకరించి బండ్లకు కట్టి పరుగులు తీయించారు, ఈ సందర్భంగా జరిగిన ఏరువాక పౌర్ణమిలో తాడు తెంపే కార్యక్రమంలో, విజేత కనిలిచిన కావాలి రవి,నీ గ్రామ యువకులు, పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పిల్లలు స్త్రీలు పెద్ద ఎత్తున పాల్గొని చాలా సంతోషంగా ఏరువాక పౌర్ణమి పండుగను జరుపుకున్నారు.

## ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు కృషి చేయాలి

### .పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



అక్షరవిజేత మహబూబాబాద్

శనివారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన ముఖ్య అతిదిగా రాష్ట్ర మంత్రి సీతక్క,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్,ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు,మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,మునిసిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పాల్వాయి రాం మెహన్ రెడ్డి లతో కలిసి సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సమస్యలను పరిష్కరించేలా సమీక్షలు నిర్వహించి,టార్గెట్ లను నిర్దేశించుకొని పనిచేయాలని,ప్రభుత్వ పథకాలు న్యాయంగా లబ్ధిదారులకు అందేలా స్మార్ట్ గా ఆలోచించి టెక్నీకల్ గా పనిచేయాలని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఉత్తమ విద్యను అందించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు.ప్రతీ పాఠశాలలో మత్తు పదార్థాల పై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు.జిల్లాలో ఐటిడిఏ పరిధిలోని మండలం కేంద్రాలలో గురుకులాలు,ఏకలవ్య పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలో చుట్టు పరిసరాల పరిశు భ్రత పై దృష్టి సారించాలని,రోజు వారీగా హాస్టళ్లను తనిఖీ చేయాలని,అదేవిధంగా ఉపాధ్యాయులు,సిబ్బంది సమయపాలన పాటించి విద్యాబోధన,నాణ్యమైన భోజనం అందించాలని,సరకుల అక్రమ రవాణా జరుగకుండా కఠినంగా వ్యవహరించి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.నకిలీ విత్తనాలపై దృష్టి సారించి జిల్లాలోని టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని,ఎరువుల,విత్తనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా సాంక్షన్ అయి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని,ఎక్కువగా పెండింగ్ ఉన్న పనులలో కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.కల్వర్టు నిర్మాణ పనులకు ఆటంకం కలుగకుండా ఫారెస్టు డిపార్ట్మెంట్ సమన్వయం తో పనుల పూర్తికి సహకరించాలని అన్నారు.సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ పాఠశాలల్లో పరిశుభ్ర వాతావరణం,నాణ్యమైన ఆహారం పిల్లలకు అందించాలని,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సెగ్రిగేషన్ షెడ్లు,పల్లె ప్రకృతి వనాలు,నర్సరీల ద్వారా మొక్కలు అందుబాటులో ఉంచుకొని,గ్రామానికి చివరలో పండ్ల మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.మహిళ ఆర్థికాభివృద్ధి కోసం మహిళా సంఘాలకు ప్రభుత్వం ద్వారా ఆమోదించిన యూనిట్లకు బెనిఫిషరీస్ గుర్తింపు త్వరగా జరగాలని అన్నారు.జిల్లాలో మహిళా క్యా%శీ%టీన్ లను ప్రారంభించడానికి అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు.మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అధికారులు అందించాలన్నారు.జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని,నిరంతరం గస్తీ నిర్వహించాలని,గంజాయి కేంద్రాలను గుర్తించాలని అన్నారు.చిన్న పిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేసుకోవాలని,నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులకు సూచించారు.ఎంపి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని,గవర్నమెంట్ దవాఖానకు వచ్చే రోగులతో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని,డాక్టర్లు పేషేంట్లకు జబ్బులకు తగ్గట్టుగా మందులుగాని,ట్రీట్మెంట్ గాని ఇవ్వాలని మోతాదుకు మించి డోసు ఇవ్వకూడదని అన్నారు.అధికారులు స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టాలని,తనిఖీలు నిర్వహించాలని,మేల్,ఫీమేల్ నిష్పత్తి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని పలు మండలాలో ట్రాన్స్కోఅధికారులు వ్రేలాడే కరెంటు తీగలను సరిచేయాలని,నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ప్రమాదవశాత్తు జరిగే మరణాలను నివారించాలని,నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఏమేమి పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో అవగాహన కల్పించాలని,భూ పరీక్షల నమూనాలను సేకరించాలని అన్నారు.అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి స్కీం ఎక్కువ మందికి లబ్దిచేకూరేలా చూడాలని మంత్రిని కోరారు.ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూఅధికారులు సామాజిక భాధ్యతో పనిచేయాలని విద్య,వైద్యంపై నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని అన్నారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చాలన్నారు.రౌడీ షీటర్లపై,భూకబ్జా దారులపై ఉక్కుపాదం మోపాలని,ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా లో క్రైమ్ రేటును తగ్గించాలని అన్నారు.మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గ్రామాల్లో నర్సరీలలో ఉన్నటువంటి పండ్ల మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని,గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ అవసరాలకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అవసమైన పనులను చేపట్టాలన్నారు.గ్రామ సభలు నిర్వహించి గ్రామానికి అవసరమైన పనులను ఆమోదించి పనిచేయాలని అన్నారు.జిల్లాలో సికిల్ సెల్ వ్యాధి బారిన పడిన వారిని ప్రత్యేక దృష్టితో తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పరచాలని అన్నారు.గ్రామాల్లో క్యా%శీ%పు లను నిర్వహించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు.వైద్యులు హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు ఆరోగ్య పరమైన పలు సూచనలు,సలహాలు ఇవ్వాలని అన్నారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గ్రామాలలో వర్షాకాల ప్రభావం వలన ప్రజలు జబ్బుల బారిన పడకుండా అధికారులు త్రాగునీరు,పరిశుభ్రతపై ద్రుష్టి సారించాలని మండల వైద్య కేంద్రాలలో ఎప్పటికప్పుడు అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా వైద్యాధికారులు చూసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా లోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల చదువుపట్ల ప్రత్యేక దృష్టి సారించామని,ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అన్ని మౌలికమైన,వసతులతో కూడిన విద్యా బోధన,పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని,జిల్లాలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తమంగా వచ్చాయని,అదే విధంగా పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు బుక్స్,యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగిందని,మహిళల ఆర్థిక అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించామని,అంగన్ వాడీ లు,నర్సరీలలో పండ్ల చెట్లను పెంచేలా చర్యలు తీసుకుంటామని,వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని,గ్రామాలలో ప్రత్యేక అధికారులతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ సమావేశంలో డిఎఫ్ఓ బత్తిని విశాల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్,అదనపు ఎస్పీ చెన్నయ్య,జెడ్పీ ఇంచార్జి సీఈఓ నర్మద,పంచాయతీ రాజ్ ఎస్.ఈ సురేష్ వివిధ శాఖల అధికారులు,మండల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నా పొలం సర్వే చేసి న్యాయం చేయండి.... రైతు ఆవేదన...



మరికల్ ,: నేను అనగా బి. వెంకటేశ్వర్ రెడ్డి,2017 సంవత్సరంలో రోడ్డు సర్వే ,422 నుండి 420 వరకు సర్వే పనులు చేపట్టడం జరిగిందని కనుమనూరు గ్రామానికి చెందిన రైతు బి.వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కన్మనూర్ గ్రామం నుండి ఒక మైలు వరకు మహాదేవపురం శివార్ వరకు రోడ్డు సర్వే పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. 421 సర్వేనెంబర్ రామలింగప్ప, తండ్రి మల్లప్ప, డిప్యూటీ సర్వే చేయడం జరిగిందన్నారు. తన భూమి సర్వే ఏడి డిప్యూటీ సర్వే చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఐకెపి వాళ్లు రోడ్డు మ్యాప్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇట్టి సర్వే చేయుటకు చాలన్ రూ, 1250 రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. ఫైల్ నెంబర్ 251/201. నేను ఒక సంవత్సరం వరకు నకల్ ఫైల్ కావాలంటూ ఒక సంవత్సరం తర్వాత నాకు ఫైల్ ఇవ్వడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లా ఏడి సర్వేర్ శ్యాంసుందర్ రెడ్డి చేసియడం జరిగింది సర్వే చేయడం జరిగింద అన్నారు. తన పక్క పొలం రైతు ఒక మండల సర్వేర్లను నలుగురిని తీసుకొచ్చి 421 లో సర్వే చేయడానికి వచ్చి ఎలాంటి సర్వేలు చేయకుండా తన ఫైల్ నెంబర్ను వేసి సాక్షాలు పంచులు ఏ క్లాస్ పూర్ గ్రామస్తులను తీసుకొచ్చి కాగితాలు సృష్టించడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై గత మూడు తనకు పక్క రైతుకు గొడవలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేను లేని సమయం చూసి నా పొలంలో రాళ్లు పట్టడానికి ప్రయత్నిస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకూ సర్వే చేయించాలని ఆయన నారాయణపేట జిల్లా సర్వే అధికారులను ,జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

## బాలాజీ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స. ఏడున్నర కేజీల కంతి తొలగింపు.



అక్షర విజేత. రామయంపేట

మెదక్ జిల్లా రామయంపేట లోని అరుదైన శస్త్ర చికిత్స చేసి డాక్టర్ .హేమరాజ్ సింగ్ నేతృత్వంలో ఏడున్నర కేజీల కంతిని తొలగించారు. మెదక్ జిల్లా రామయంపేట పట్టణానికి చెందిన పుట్టి యశోద అనే మహిళ గత ఆరు నెలల నుండి కడుపులో కంతితో బాధపడుతుంది. స్థానిక బాలాజీ హాస్పిటల్ లో సర్జన్ డాక్టర్ .హేమరాజ్ సింగ్, అనస్తీషియన్ డాక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలో శనివారం శస్త్ర చికిత్స నిర్వహించి ఏడున్నర కేజీల కంతిని తొలగించారు. తొలగించిన కంతిని పరీక్షల నిమిత్తం హైదరాబాద్ కు పంపించారు. ఆపరేషన్ సక్సెస్ అవ్వడం పట్ల హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రామరాజు, యశోద భర్త స్వామిలు ఆనందం వ్యక్తం చేశారు.

## రామాయంపేట మండల మాజీ విద్యాధికారి పెంటపర్తి లక్ష్మారెడ్డి మృతి.



అక్షర విజేత.రామయంపేట

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన పెంటపర్తి లక్ష్మారెడ్డి (80) అనే మండల విద్యాధికారి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన పెంటపర్తి లక్ష్మారెడ్డి రామాయంపేట మండల ఎంఈఓ గా గత కొన్ని సంవత్సరాలు సేవలందించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థులు అన్నారు

## మూఢనమ్మకాలను, మంత్ర తంత్రాలను నమ్మవద్దు





అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం బాల్కొండ మండలంలోని జలాల్పూర్ గ్రామంలో జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగ నర్ ఆదేశాల మేరకు జలాల్పూర్ గ్రామంలో పోలీస్ కళాజాత బృందం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పోలీసుకళాజాత బృందం తమ ఆట పాటలతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కఠిన చర్యలపై, మహిళలకు రక్షణపై, వాహనదారుల ప్రయాణాలపై, మంత్ర తంత్రమూఢ నమ్మకాలపై, రోడ్డు భద్రత రక్షణ పై, దొంగతనాలపై, పోగొట్టుకున్న ఫోన్లో పై, మస్కట్, దుబాయి, పలు ఇతర దేశాలలో ఉపాధి నిమిత్తం పంపిస్తామని నమ్మ పలికే, నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని పోలీసు కళాజాత బృందం సభ్యులు తమ ఆటపాటలతో, నాటికలతో గ్రామస్తులకు, మహిళలకు ,యువకులకు వివరిస్తూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా బాల్కొండ ఏ .ఎస్సై శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు ఇటీవల ఎక్కువగా మంత్ర తంత్రాల వారిని నమ్మి మోసపోతున్నారని, మంత్ర తంత్రాలు నమ్మవద్దని, ఏదైనా జ్వరం గాని వస్తే, అనారోగ్యానికి గురైతే ప్రభుత్వ దావకానాలకు వెళ్లి మెరుగైన చికిత్స చేయించుకోవాలన్నారు. నిరుద్యోగులకు లేనిపోని ఆశలు కల్పిస్తూ ఇజ్రాయిల్, రష్యా , ఆఫ్ఘనిస్థాన్ ,అమెరికా, దుబాయ్ ఇతరత్ర ప్రాంతాలకు ప్రాంతాలకు పంపించి ఉపాధి కల్పిస్తామని నకిలీఏజెంట్ల మాటలు నమ్మివారి మోసపోవద్దని, లైసెన్సు కలిగిన ట్రావెల్స్ వారిని ద్వారా వెళ్లాలని ఆయన సూచించారు. బైక్ పై వెళ్లే వాన దారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, సరియైన కాగితాలు కలిగి ఉండాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాహనాల ప్రయాణం పై సరైన ఆయుధాలు లేకుండా వెళ్తే కఠిన చర్యలు అమలు చేసిందని, వాటి బారిన గుళిక వద్దని వాహనదారులకు ఏ .ఎస్. ఐ .సూచించారు. మహిళలను ఎవరైనా వెంబడించి వేధిస్తే, ప్రేమ పేరుతో బలవంతంగా వెంటపడితే షీ టీంకు ఫోన్ చేయాలని, లేదా టోల్ ఫ్రీ నెంబర్, 1930 జీరో కు ఫోన్ చేస్తే పోలీసులు సకాలంలో వచ్చి పోకిరిలను పట్టుకుంటారని, మహిళలకు తక్షణము రక్షణ కల్పిస్తామని ఏఎస్ఐ తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమారులు గంజాయి సేవించకుండా, మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూసుకోవాలని, ఒకవేళ అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందిస్తే, గంజాయి సేవించే వారికి, మళ్లీ గంజాయి సేవించకుండా వైద్య చికిత్సలతో పాటు, కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తల్లిదండ్రులు సైతం పోలీసులకు సహకరించాలన్నారు. ఎవరైనా గంజాయి గానీ, ఇతరత్ర మాదక ద్రవ్యాలను గాని సరఫరా చేసే వారి సమాచారం పోలీసులకు అందిస్తే, సమాచారం అందించిన వారి పేరును గోప్యంగా ఉంచుతామన్నారు. ఫోన్లు పోగొట్టుకున్న, సి ఈ ఐ ఆర్ ద్వారా గుర్తించి పోగొట్టుకున్న ఫోన్లను తిరిగి అందిస్తున్నామన్నారు. అత్యవసర సమయం పడితే డయల్ 100 కు ఫోన్ చేస్తే సకాలంలో పోలీసులు వచ్చి అన్ని విధాలుగా సహకారాలు అందిస్తామన్నారు. గ్రామాల్లో గ్రామ కమిటీలుగాని, కుల సంఘాల పెద్దలు గాని గ్రామంలో ఎలాంటి సంఘటనలు ,గొడవలు జరిగిన వారిని కులబహిష్కరించకుండా, పోలీసుల వద్దకు వచ్చి సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరు అన్నదమ్ముల, అక్క చెల్లెల మాదిరిగా కలిసిమెలిసి ఉంటూ గ్రామాన్ని ఆదర్శంగా ఉండేలాకృషి చేయాలన్నారు. గ్రామాలలో దొంగతనాలు జరగకుండా గ్రామస్తులు అందరూ కలిసి ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే, దొంగతనాలను వెంటనే నివారించవచ్చని బాల్కొండ ఏఎస్ఐ శంకర్ గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులు, బాల్కొండ పోలీసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల హక్కులకూ చట్టం కావాలి

**అధ్యయనం, ప్రజాచ్కెతన్య వార్తలు మరిన్ని రావాలి**
**ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూనే...**
**జనం సమస్యల పరిష్కారానికీ కలానికి పని చెప్పాలి**
**జర్నలిస్టులంతా సంఘటితంగా హక్కులు సాధించుకోవాలి**
**టీడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా సమావేశంలో వక్తలు**
**అట్టహాసంగా నగరంలో ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవం**



అక్షర విజేత,చొప్పదండి:
'కార్మికులు మొదలు ఆయా రంగాల్లో పని చేసే ఉద్యోగులందరికీ ఉన్న చట్టాల మాదిరిగానే జర్నలిస్టులకూ హక్కులు కల్పించేలా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సంక్షేమ పథకాలూ అందేలా చట్టాలు తీసుకురావాలి. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగానే ఉంటూనే ఎన్నో జనం సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసమూ సంఘటితంగా ఉండాలి. నిరంతర అధ్యయనం, ప్రజా చ్కెనత్య కథనాలు అందిస్తూ సమాజశ్రేయస్సుల్లో తమకంటూ స్థానం పొందాలి' అని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్‌నగర్‌లో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌కబ్‌ను శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. అంతకు ముందు ముఖ్య అతిథులు, వివిధ రాజకీయపార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జాతీయనాయకులు జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన కరీం'నగర' మేయర్ వై.సునిల్‌రావు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్‌కు అవసరమైన సౌకర్యాల కల్పనలో తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. తాను విద్యార్థి నాయకునిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించినప్పటి నుంచి మీడియా ప్రాధాన్యత, వారి అవసరం ఎంతగానో ఉందని నమ్ముతానన్నారు. ప్రభుత్వ వ్యవస్థల్లో ప్రజలకందించే సేవల్లో మీడియా కూడా నాలుగో స్తంభంగా ఉంటుందన్నారు. అనంతరం ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల పేరుతో కొందరు ఇతర రంగాల్లో పని చేసే ఉద్యోగులు, వ్యాపారస్తులు అక్రిడిటేషన్‌కార్డులు పొందుతున్నారని, వారందరవీ రద్దు చేయించి, భవిష్యత్‌లో రాకుండా చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులను కోరారు. నిజమైన జర్నలిస్టులు, ఫీల్డ్ మీద ఉంటూ నిరంతరం వార్తలు సేకరించే జర్నలిస్టుల్లో కొంతమందికి సంక్షేమాల్లో అన్యాయం జరుగుతోందని, వీటిపైనా పోరాడాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవంతో జర్నలిస్టుల సమస్యల చర్చావేదికలకు, వారి సమావేశాలకు మంచి వేదికగా నిలుస్తుందని అన్నారు. మరో ముఖ్యఅ తిథి సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ 'కట్టుకథలకు, పెట్టుబడులకు పుట్టిన కొన్ని విష పత్రికలు జనం సమస్యలను గాలికొదిలేసి, వారి స్వయప్రయోజనాలే లక్ష్యంగా వార్తలు ప్రచురిస్తున్నాయి' అని అన్నారు. అలాంటి యాజమాన్యాల కింద పని చేసినప్పటికీ ఎంతో మంది జర్నలిస్టులు ప్రజాసమస్యలు వెలికి తీయడంలో వెనుకడుగు వేయడం లేదని, అది అభినందించదగ్గ విషయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చిన్న పత్రికలు, చానెళ్లు ఎన్నో ఏర్పడ్డాయని, వీటి పుట్టుక మరింత అవసరమన్నారు. దాని వల్ల ఎన్నో సమస్యలు మరుగున పడిపోయే అవకాశం ఉండబోదని, ప్రస్తుత రోజుల్లో చిన్నపత్రికలు, చానెళ్లు ప్రభుత్వాలను వణికిస్తున్నాయన్నారు. కరీంనగర్‌లో ప్రారంభించిన ఈ ప్రెస్‌క్లబ్ అధ్యయన కేంద్రంగానూ జర్నలిస్టులు వినియోగించుకోవాలని కోరారు. వార్తలు రాసే ముందు నిజానిజాలు తెలుసుకుని ప్రచురించాలని, పక్షపాత ధోరణిలో కాకుండా ప్రజాహిత కథనాలు రాయాలని కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు నిరంతర అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంత్కెనా ఉందనిఅన్నారు. నేతలు చెప్పే ప్రసంగాలు, వారి ప్రకటన ప్రచురణేకాకుండా వాటి వెనుక ఉన్న మర్మం, జనహితమైనవా? కావా? అన్న కోణంలోనూ వార్తాకథనాల రచన మరింతపెరగాలన్నారు. ప్రస్తుతంలో రాష్ట్రంలోని ప్రభుత్వం రాబోయే రోజుల్లో అక్రిడిటేషన్ సంఖ్యను కుదించాలనే ఆలోచన చేస్తోందని, దీన్ని జర్నలిస్టులంతా సంఘటితంగా అడ్డుకుని పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కరీంనగర్‌లో ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు కృషి చేసిన సంఘం సభ్యులను అభినందించారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్‌కు వచ్చే విలేకరులు ఇక్కడికి గోడు వెళ్లబోసుకునేందుకు వచ్చే బాధితులకు అండగా నిలిచి వారి పక్షాన వార్తలు అందించాలన్నారు. ఇతర మీడియా పత్రికలు చదవాలని, ఒక టీవీ సైతం ఏర్పాటు చేసుకుని చానెళ్ల ద్వారా నిరంతర వార్తకథనాలనూ పరిశీలించాలన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల ఇండ్ల సమస్యలు సహా పలు సంక్షేమాల కోసం ప్రభుత్వానికి%



## ఆదివారం ఉదయం నిజాంసాగర్ నీటి విడుదల చేయనున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట. లక్ష్మీకాంతరావు



అక్షర విజేత నిజాంసాగర్
కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రధాన కాలువకు నీటిని విడుదల చేయడం జరుగుతుంది ఆదివారం ఉదయం 9 గంటలకు మన ప్రియతమ నేత జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చేతుల మీదుగా విడుదల చేయనున్నారు. నీటి విడుదల కార్యక్రమానికి రైతు సోదరులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయగలరని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుతున్నాం ఏలే. మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిజాంసాగర్ మండలం

## జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారికి అభిషేకం



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి అభిషేకం ఘనంగా నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు అభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు సాయంత్రం పల్లకి సేవ పూజాల సేవ ఘనంగా నిర్వహించారు అశేష భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు అయినారు సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయ ప్రారంభం నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాసాలు అన్నప్రాసన అన్ని రకాల పూజా కార్యక్రమాలను ఆలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు ఈ సందర్భంగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటు మల్లయ్య మందఅంజయ్య జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పల్లె పల్లెల్లో ఘనంగా ఏరువాక పౌర్ణమి

### రైతులు ఆనందంతో ఎద్దులను అలంకరించి పురవీధులలో ఊరేగింపు





అక్షర విజేత, తాండూరు
తాండూర్ నియోజకవర్గంపల్లె పల్లెల్లో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు ఎద్దులను అలంకరించి పురవీధులలో ఊరేగింపు గా తిప్పడం జరిగింది, ఈ విషయం రైతులు దేవునితో ఇలా కోరారు, జలసిరులతో పుడమి పులకించాలి, ప్రకృతి పచ్చదనంతో రాష్ట్రం శోభిల్లాలి, అన్నదాతల జీవితాలు కళకళలాడాలని భగవంతున్ని కోరుకుంటూ, రైతు బిడ్డలు రైతన్న లందరికీ ఏరువాక పున్నమి శుభాకాంక్షలు తెలియజేశారు.

అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం జూన్ 23,2024
హైదరాబాద్



## విధ్వంసకర పాలనకు విముక్తి కల్పించిన ప్రజలు. యనమల రామకృష్ణుడు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు.



అక్షర విజేత, కోటనందూరు.
ప్రజాస్వామ్య విలువలు కాపాడవలసిన బాధ్యత సభల మీద ఉందని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు మరియు శాసనమండలి సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. తుని నియోజకవర్గం, తేటగుంట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ రకాల సంస్థలు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డాయని, ప్రజల యొక్క దీవెనలతో ప్రభుత్వం మారి మంచి సుపరిపాలన రావాలని మార్పు కోరుకున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి విధ్వంసకరమైన పాలన చేశాడు కాబట్టే ప్రజలు వ్యతిరేక తీర్పు ఇచ్చారని, ప్రజాస్వామ్యంలో చట్టసభలో ప్రాముఖ్యముగా ఉంటాయని, చట్టాలు చేసి ప్రజా అవసరాలకు అనుగుణంగా పాలన చేయాలని అన్నారు. గత ప్రభుత్వం ప్రతిపక్షాన్ని అణిచివేయాలని ఉద్దేశంతోనే ప్రతిరోజు గొంతు నొక్కే ప్రయత్నం చేసి సస్పెండ్ చేయించే వారన్నారు. చట్ట సభల్లో సరైన డిబేట్ జరిగే విధానాన్ని అవలంబించాలని, ప్రజల సమస్యలు చర్చించడానికి చట్ట సభలో ఉంటాయని, ప్రతిపక్షాలకు కూడా అవకాశాలు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం కొన్ని మీడియా సంస్థలను పాడు చేసిందని, కొన్ని వ్యవస్థలు కుంటుపడ్డాయని, పంచాయతీరాజ్, కోఆపరేటివ్, ప్రభుత్వ సంస్థలన్నీ కుంటుపడ్డాయని చెప్పారు. రాజ్యాంగాన్ని కూడా మూలన పడేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్రానికి ఆదాయం లేకుండా చేసి అప్పులు పాలు చేశారని, అందువలన ఆర్థిక వ్యవస్థ చెడిందని, గత ఐదు సంవత్సరాలు కాలంలో ప్రైవేటు వ్యక్తులు లబ్ది పొందారు కానీ ప్రభుత్వం లబ్ధి పొందలేదని, సంక్షేమం పేరుతో బటన్ నొక్కడం తప్ప, పేదరికం నిర్మూలన కాలేదని దీనివలన అసమానతలు పెరిగాయని, దోచుకునే నాయకత్వం పోయి జవాబుదారీ నాయకత్వం వచ్చిందని అన్నారు.
ఈ మీడియా సమావేశంలో కుసుమంచి సత్యనారాయణ, పరవాడ తాతబాబు, దంతులూరి శ్రీనివాసరాజు, డాక్టర్ గంటల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



అక్షర విజేత మరిపెడ:–
కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నందున మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం జాతీయ రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ,వ్యవసాయం అంటే దండగ కాదు పండగల రైతులు భావించుకోవాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా శనివారం పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు గండి వీరభద్రం, గడ్డం వెంకట్ రెడ్డి, సూరబోయిన ఉప్పలయ్య, అవిల్ మల్లు, తాజుద్దీన్, రేఖ శ్రీనివాస్, పులుసు మల్లేశం, సత్యనారాయణ, శివలింగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ అరవింద్ ఇంటిని ముట్టడించిన విద్యార్థి సంఘాలు





అక్షర విజేత, నిజామాబాద్ సిటి : దేశ వ్యాప్తంగా నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని కోరుతూ శనివారం నగరంలో విద్యార్థి సంఘాలు ఎంపీ అరవింద్ ఇంటిని ముట్టడించగా పోలీసులు వారిపై స్వల్ప లాఠిచార్జ్ చేసి మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు జిల్లా అధ్యక్షులు గౌతం కుమార్, ఏ.ఐ.పి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ అనిల్ కుమా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకై ఫలితాల్లో స్కామ్ జరిగిందని అన్నారు. ఒకే పరిక్ష కేంద్రంలో 8 విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ఒక్కో పరీక్ష పత్రం లికేజీలో లక్షల రూపాయలు చేతులు మారాయని అన్నారు. లక్షలాది మంది జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమా డుతుందని, ఒకే పరీక్ష కేంద్రంలో 67 మందికి ఎలా టాప్ ర్యాంకులు ఎలా వస్తాయని అన్నారు. సుప్రీం కోర్టులో కూడా పలు పిటిషన్లు దాఖలు అయ్యాయని, నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 14న విడుదల చేయాల్సింది. ఎన్నికల ఫలితాల రోజే నాలుగున ఎందుకు విడుదల చేశారని వీటన్నింటిని చూస్తే ఫలితాల్లో జరిగాయని, కావున సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. మోడీ వెంటనే రాజీనామా చేయాలని, ఎన్.డి.ఏ ను రద్దు చేయాలని, నీట్ పరీక్ష ను మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాగా అరెస్ట్ అయిన విద్యార్థులను ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా ఇంచార్జ్ వెంకట్ స్వామి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్, పీ.డీ.ఎస్.యు, ఎస్.ఎఫ్.ఐ, ఏ.ఐ.పీ.ఎస్.యు విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలి... పోచారం చేరికపై, బాన్సువాడ కాంగ్రెస్ ఇంచార్జి ఏనుగుల రవీందర్ రెడ్డి వివరణ



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
35 ఏళ్లుగా బాన్స్వాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి , ఆయన అనుచరుల వల్ల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని కాంగ్రెస్ జెండా మోసిన నాయకులకు, కార్యకర్తలకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో ఎంతో సంబరపడిపోయారు. ముఖ్యంగా బాన్స్వాడ నియోజకవర్గంలో పోచారం శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారులు, అనుచరులు చేసిన ఆగడాల వల్ల విరక్తి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. 7 నెలలకి మళ్లీ వారికి పోచారం పీడా తగిలింది. శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారులు చేరిపోయారు. ఈ విషయంలో బాన్స్వాడ కాంగ్రెస్ లో వ్యతిరేకత వచ్చింది. ఈ విషయంపై కాంగ్రెస్ ఇన్చార్జి ఏనుగుల రవీందర్ రెడ్డి బాన్స్వాడ లో తన క్యాంప్ ఆఫీస్ లో శనివారంజరిగిన సమావేశంలో ఏదైనా పోచారం కు వ్యతిరేకంగా కౌంటర్ ఇస్తారని, అందరూ ఎదురు చూశారు, కానీ ఏనుగుల రవీందర్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరికపై స్వాగతించారు. ఎంతో ఆశతో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఏనుగుల రవీందర్ రెడ్డి మాటలతో డీల పడిపోయారు. పార్టీ నిర్ణయానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలంటూ ఏనుగుల రవీందర్ రెడ్డి బాన్స్వాడ కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. వాస్తవానికి 45 ఏళ్లుగా బాన్స్వాడలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి లేక ఎంతో మంది కార్యకర్తలు బాధలు పడ్డారని ఆయన గుర్తు చేశారు. బాన్స్వాడలో 2004లో శాసనసభ ఎన్నికల్లో, 2024లో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని ఆయన గుర్తు చేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలోకి చేరినంత మాత్రాన, బాన్స్వాడ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు గానీ, కార్యకర్తలు గాని ఇలాంటి మనో ధైర్యాన్ని విడవద్దు తాను అండగా ఉంటా అంటూ భరోసా కల్పించారు. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి, పోచారం ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారంటే, పోచారం శ్రీనివాస్ రెడ్డి వల్ల కాంగ్రెస్ పార్టీకి ఏదో లాభం ఉందని రవీందర్ రెడ్డి వెల్లడించారు. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీలోకి చేర్పించుకున్నారని ఈ విషయంలో ఎవరు అభ్యంతరం వ్యక్తం చేయదని, కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి నడుచుకోవాల్సి వస్తుందని ఏనుగుల రవీందర్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల సమయంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తనను అభిమానించి, తనతో ఉండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. శాసనసభ ఎన్నికల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి, చేతిలో ఓటమిపాలైన తర్వాత తాను బాన్సువాడను వదిలి ఎల్లారెడ్డి , హైదరాబాద్ కో వెళ్లి పోతారని కొందరు ప్రచారం చేశారని, కానీ తాను బాన్సువాడలోనే ఉండి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన భరోసా కల్పించారు. ఈ సమావేశంలో చాలామంది కార్యకర్తలు పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరిక పట్ల తీవ్రంగా వ్యతిరేకిచ్చినప్పటికీ ఏనుగుల రవీందర్ రెడ్డి, పోచారం చేరికను స్వాగతించడం కొసమెరుపు.

## హామీలను నెరవేర్చడంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు

### వచ్చే నెల నుంచి 31 వేల కోట్లతో రుణమాఫీ అమలు




అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ నల్గొండ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీనేనావత్ బాలు నాయక్ పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని,ఎన్నికల సమయంలో ఏ హామీలను ఇచ్చామో వాటన్నింటిని విడతల వారిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ తెలిపారు

## కార్యకర్తలు అధైర్య పడవద్దు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమాన్ సిండే



అక్షర విజేత నిజాంసాగర్
ప్రభుత్వం లేదని ప్రజాప్రతినిధులందరూ కాంగ్రెస్ వైపు మగ్గుచూపుతున్నారని కార్యకర్తలు అధైర్య పడవద్దని కెసిఆర్ ప్రభుత్వము మళ్లీ వస్తుందని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమాన్ సిండే తెలిపారు శనివారం కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మల్లూరు గ్రామంలో టిఆర్ఎస్ సభ్యత్వం పొంది అకాలంగా మృతి చెందిన గొల్ల వీరప్ప కోటగిరి రవి కుటుంబాలకు పార్టీ ఇన్సూరెన్స్ పథకం కింద రెండేసి లక్షల రూపాయల చొప్పున ఇరువురి కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే హనుమాన్ సిండే మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాజు అందజేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి పథకాలు చేపట్టారని ఆయన అన్నారు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమాన్ సి%శీ%డే తాను పార్టీని వీడేది లేదని సచ్చినా బతికినా టిఆర్ఎస్ లోనే ఉంటానని తనకు పిడికెడు పువ్వలేని రోజు ఎవరు ముందుకు రాలేరని కెసిఆర్ పుణ్యం వల్లనే రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆయన అన్నారు ఎవ్వరు ఆదరించని రోజు నియోజకవర్గ ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలుపొందించిన ప్రజల వద్దకే వెళ్లి పార్టీని మరోకుంటా ఉంటానని ఆయన అన్నారు తన చిన్నప్రాయంలో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేసిన అప్పట్లో నాకు ఓటు రాలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీకి తాను ఎప్పుడు కూడా భద్ర శత్రువు నేనని ఆయన అన్నాడు ఓటు హక్కు వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీకి ఎన్నడూ కూడా ఓటు వేయలేదని ఆయన అన్నారు నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటూ సమస్యల కోసం ఉద్యమించి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో రైతులు ప్రజలు ఎవరు తృప్తిగా లేరని ఆయన అన్నారు ప్రజలే దేవుళ్ళు

## శివుడికి గంటాభిషేకం



అక్షర విజేత కొండపాక
కుకునూరుపల్లి మండలంలోనిమెదినీపూర్ గ్రామంలో గల శ్రీ స్వయంభుశంభు దేవుని శివాలయంలో 23/6/2024 ఆదివారం రోజున ఉదయము ఈశ్వరసేవ సమితి సిద్దిపేట బ్రాహ్మణ సంఘము ఆధ్వర్యములో శివుడికి గాటాభిషేకము (1008బింద లేదా కుండ ద్వారా స్వామి పైన అభిషేకం చేయడం )కలదు కావున కుకునూరు పల్లి మండల పరిసరగ్రామ ప్రజలు భక్తులు అందరు పాలుగొని తీర్థ ప్రసాదం తీసుకొని ఆ భగవంతుని కృపకు పాత్రులుకాగలరు.

## మర్పడగా క్షేత్రంలో వైభవంగా నవావరణ హవనం మల్లికార్జున స్వామి





అక్షర విజేత/కొండపాక : కొండపాక మండల పరిధిలోని మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో జ్యేష్ఠ పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం నవావరణ హవనం నిర్వహించారు. క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ పర్యవేక్షణలో ఉదయం 6.30 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమయ్యాయి. సంతాన మల్లికార్జున స్వామి వారి అభిషేకం విజయ దుర్గా మాతకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ దేవీ నవావరణ హవనం జరిగింది. మోహన కృష్ణ శర్మ, వేదవ్యాస శర్మ,బి.లక్ష్మణ రావులు హవనం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు గట్టు విఠల్, చీకోటి మల్లికార్జున్, రామచంద్రారెడ్డి, శ్రీశైలం, దేవసాని మల్లేశం, మర్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## వాడివేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**-డివిజన్ ల వారిగా 6 కోట్ల రూపాయలు మంజూరు**

**-కార్పొరేషన్ అవినీతి మయం అయింది అర్బన్ ఎమ్మెల్యే**





అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం నగర మేయర్ దండు నీతు కిరణ్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ దండు నీతూ కీరణ్ మాట్లాడుతూ నగర అభివృద్ధి కోసం అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సహకారంతో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా 68 అంశాలతో కూడిన ఎజెండాను రూపొందించామని, దీనికి సభ్యులందరూ ఆమోదం వ్యక్తం చేశారన్నారు. ముఖ్యంగా వచ్చే వర్షాకాలం నేపద్యంలో పలు డివిజన్ లోని కాలనీలలో డ్రైనేజీ సమస్య లేకుండా నిజామాబాద్ కార్పొరేషన్ కు మొత్తం 6 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు అయ్యాయని, ఒక్కో డివిజన్ కు 10 లక్షల రూపాయల చొప్పున అభివృద్ధి పనుల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. దీనికి అన్ని పార్టీల సభ్యులు కార్పొరేటర్లు ఆమోదని చెప్పినట్లు చెప్పారు. అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ మాట్లాడుతూ మున్సిపల్ లో ఒక్క శాఖ అని కాదు అన్ని శాఖల్లో అవినీతి మాయం అయ్యాయని, కార్పొరేషన్ అంటేనే అవినీతికి కేరఫ్ అడ్రస్ గా మారిందని ఆయన ఆరోపించారు. నిజామాబాద్ కార్పొరేషన్ పదవి కాలం ముగిసి మళ్లీ కొత్త పాలక వర్గాన్ని ఎన్నుకునే సమయం దగ్గరకు వస్తున్నా, మున్సిపల్ సాధించిన అభివృద్ధి శూన్యమని, గత 10 ఏళ్ల పరిపాలన మొత్తం అవినీతి, అక్రమాలు, అరాచకాలతో నడిసిందని, నిజామాబాద్ కార్పొరేషన్ అంటేనే అవినీతికి కేరఫ్ అడ్రస్ గా మారిందని, మున్సిపల్ లో ఒక్క శాఖ అని కాదు అన్ని శాఖల్లో అవినీతి మాయం అయ్యాయని ఆయన ఆరోపించారు. శానిటేషన్ నుండి మొదలు పెడితే టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, ఇంజనీరింగ్ ఇలా అన్ని శాఖల్లో అవినీతి జరుగుతుందని, బడ్జెట్ చూస్తే కోట్ల రూపాయలు కేటాయింపు ఉందని, కానీ పనులు జరుగుతలేవన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నగరాన్ని తొందర్లోనే స్మార్ట్ సిటి గా మారుస్తానన్నారు. నగరంలోని వివిధ సమస్యలపై మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డితో పాటు ఇతర కార్పొరేటర్లు తమ డివిజన్ లలో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటి మేయర్ ఇద్రిస్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ మంద మకరంద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతికి చిరునామా బిఆర్ఎస్సే సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్

**డబుల్ ఇళ్లను అమ్ముకున్న బిఆర్ఎస్ కౌన్సిలర్లు**

**మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు భారీ అవినీతికి పాల్పడ్డారు**

**ఆయనపై త్వరలోనే ఈడి సిఐడి దాడులు చేసేలా ఫిర్యాదు చేస్తాం**





అక్షర విజేత సిద్ధిపేట భూకబ్జాలకు. అవినీతికి చిరునామాగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిలుస్తున్నారని సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ సిద్ధిపేట పట్టణంలోని అన్నీ వార్డుల్లో నిరుపేదలకు డబుల్ ఇల్లు కేటాయిస్తే కౌన్సిలర్లు డబ్బులకు అమ్ముకున్నారని ఆరోపించారు. పైగా దొంగే దొంగ అన్నట్లుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. అవినీతి చేసిన మీరే మా పార్టీ కౌన్సిలర్లు అవినీతి చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. సూర్యుడి మీద ఉమ్మేస్తే మీమీదే పడుతుందని అది కూడా తెలియదా అని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు 20 ఏళ్ల నుండి మున్సిపల్ ను దోచుక తిన్నారని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పి లక్షల్లో దొబ్బితిన్న రాజనర్సుపై తిన్న డబ్బులను కక్కిస్తామని అన్నారు. అభివృద్ధి పేరిట బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు చైర్మన్ మంజుల రాజనర్సు భారి అవినీతికి పాల్పడ్డారని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు పై ఈడి సిఐడికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. రాజనర్సు ఎంతమంది బినామీ పేర్ల పైన చేసినా కూడా అవన్నీ బయటపెడతామని అన్నారు. బిఆర్ఎస్ లో జరుగుతున్న అవినీతి భరించలేక కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. వీరే కాక ఇంకా చాలామంది కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారని వారందరితో కలిసి త్వరలోనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో కొందరు చిల్లర గాళ్లు తయారయ్యారని వాళ్లు కూడా కాంగ్రెస్ పార్టీపై తమ కౌన్సిలర్ల పై స్థాయి దిగజారి మాట్లాడటం సిగ్గచేటని అన్నారు. మరోసారి మాకు కౌన్సిలర్ జోలికి వస్తే మర్యాదగా ఉండదని అన్నారు. మా కౌన్సిలర్ల పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే మీ బండారాలు బయటపెడతామని మాట్లాడేది ముందు నోరు అదుపులో పెట్టుకొని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదరీ మధు. సిద్దిపేట పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్. ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాషాథ్. నజ్జు తదితరులు పాల్గొన్నారు

## సమాజ సేవలో భాగస్వాములవడం అభినందనీయం

**-జిల్లా జడ్జి సునీత కుంచాల**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : సమాజ సేవలో భాగస్వాములవ్వడం అభినందనీయమని జిల్లా సునీత కుంచాల కొనియాడారు. శనివారం నిజాంబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ, స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమానికి జిల్లా సునీత కుంచాల ముఖ్యఅతిథిగా హాజరై సెక్స్ వర్కర్లకు, ట్రాన్స్ జెండర్లకు నాలుగు నెలలకు సంబంధించిన ఉచిత బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో సేవా దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతి, స్నేహ సొసైటీ సిద్దయ్య, డిఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ ఆర్.వి పురుషోత్తం, పాల్గొన్నారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో భారీ అన్న సమారాధ



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:ఏలేశ్వరంలో అన్నవరం శ్రీ సత్యదేవుడు తన కలలో కనిపించి నీ వివాహ సమయంలో భోజనాలు పెట్టినట్లుగా నా కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేయాలని ఆజ్ఞాపించారని,అప్పటినుండి స్వయంగా అన్నవరం దేవస్థానం నుండే అన్న ప్రసాదం తెచ్చి భక్తులకు వితరణ చేస్తున్నామని సత్య దీక్ష ప్రచారకులు నల్లమిల్లి కృష్ణబాబు అన్నారు.ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి విలీన దేవాలయమైన కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో వేంచేసియున్న అనంతలక్ష్మి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఐదు రోజుల కళ్యాణ మహోత్సవంలో భాగంగా స్వామివారి కళ్యాణం,గ్రామోత్సవం, పుష్పోత్సవం,సదస్య మహోత్సవం మొదలగు కార్యక్రమాలు ఆలయ ఈవో కె.రామచంద్ర మోహన్,ఆలయ చైర్మన్ ఐవి రోహిత్ ఆధీనంలో కన్నులు పండుగగా జరిగినాయని ఆలయ అర్చకులు పొన్నూరు సత్యనారాయణాచార్యులు మీడియాకి తెలిపారు.ఈ సందర్భంగా సత్యదీక్ష ప్రసార కర్త నల్లమిల్లి కృష్ణబాబు,14వ వార్డు కౌన్సిలర్ మూది నారాయణస్వామి మీడియాతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా స్వామివారి కృపా కటాక్షాలతో ప్రతి సంవత్సరం సుమారు 1000మందికి పైగా భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఏలేశ్వరం నగర పంచాయతీ నాయకులు,ప్రజల సహకారంతో ప్రత్తిపాడుఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాతో మాట్లాడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పలివెల శ్రీనివాస్,అలమండ దుర్గాప్రసాద్,అధిక సంఖ్యలో భక్తజనులు పాల్గొన్నారు.

## కులమత బేధాలు,సమానత్వం గురించి వివరణ




అక్షర విజేత వాజేడు ములుగు జిల్లా వాజేడు మండలంఏడ్చెర్లపల్లి గ్రామంలో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కులమత బేధాలు గురించి, సమానత్వం గురించి ప్రజలకు నర్సింగ్ రావు వివరించినారు. మనమందరం కలిసి మెలిసి ఉంటేనే ఏదైనా సాధించగలం,మన అభివృద్ధికి మనమే బాటవేయాలి మనం అందరం నీది ఆ కులం,నాది ఈ కులం అనే భేదం లేకుండా సమానత్వంగా కలిసిమెలిసి ఉంటేనే మన ఊరు బాగుంటుంది,మనం బాగుంటామని తెలియజేశారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పిన విధంగా ఐకమత్యమే మహాబలం అందరూ సంతోషంగా జీవిస్తారని సూచించారు.మన గ్రామంలో ఎన్ని సమస్యలు ఉన్నా ఐకమత్యం గా ఉంటేనే సాధించగలమనేది మరొకసారి గుర్తు చేసినారు.ఈ కార్యక్రమానికి వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్, యనిమేటర్ రమాదేవి,భాస్కర్ గ్రామస్తులు 50 మంది హాజరైనారు.



అక్షర విజేత NEWS

విజేత

ఆదివారం జూన్ 23,2024

# సీ.ఎం. రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలో గల మోర్తాడ్ మండల కేంద్రంలో శనివారం రోజున మోర్తాడ్ మండల, గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు, పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా మండల, గ్రామ, కాంగ్రెస్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వకాంగ్రెస్ సీ.ఎం. రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం రోజు క్యాబినెట్ మంత్రులతో సమావేశం నిర్వహించి, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ పై ఆమోదం తెలపడం కాకుండా అమలు చేశారని మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న సందర్భంగా ఇచ్చిన హామీలను మాట తప్పకుండా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం కాంగ్రెస్ అధినేత్రిసోనియా గాంధీ ఇచ్చిన మాట మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లోను కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఖచ్చితంగా రెండు లక్షల రూపాయల రైతుల రుణమాఫీని అమలు చేస్తామని ఇచ్చిన హామీని త్వరితగతిన అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ఘనత అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల లోపు కుటుంబాలకు ఉచిత విద్యుత్, 500 రూపాయల సబ్సిడీ సిలిండర్లకు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మూడు నెలల పాటు పార్లమెంటు ఎన్నికలు రావడం, ఎన్నికల కోడ్ ఉండడంతో ప్రభుత్వం మిగతా హామీలను అమలు చేయలేక పోయిందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తున్నారని, అందుకు నిదర్శనం ఏ ,రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి, ఏ. ప్రభుత్వం, రెండు లక్షల రుణమాఫీ చేసిన దాఖలు లేవని, తెలంగాణ సీ.ఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్లో మంత్రులతో, సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రెండు లక్షల రుణమాఫీ రైతులకు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కిందన్నారు. అంతేగాకుండా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రైతు భరోసా, రైతు బీమా సైతం త్వరితగతిన ప్రతి రైతుకు అందిస్తారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల నేతలకు, నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం పైవిమర్శలు చేయకుండ తావివ్వకుండా ప్రజా పాలన సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు., తెలంగాణరైతుల, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన హామీలను కాకుండా మరిన్ని పథకాలను అమలు చేయనున్నారని వారు పేర్కొన్నారు. ముందుగా రుణమాఫీ అమలు చేయడం పట్ల మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. జై సీ.ఎం .రేవంత్ రెడ్డి, జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ పాలాభిషేక కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల అశోక్, మాజీ ఎంపీపీ గిర్మాజీ గంగాధర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, తాజా మాజీ సర్పంచులు దోన్ పాల్ పరస దేవన్న, నందం గౌడ్, సుంకేట్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు మోర్తాడ్ పద్మశాలి రమేష్, అజారుద్దీన్, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు జక్కం అశోక్, మోర్తాడ్ సొసైటీ డైరెక్టర్, కిసాన్ కేత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బూత్ పురం బద్దం వాడ మహిపాల్, మోర్తాడ్ ఉప సర్పంచ్ చౌక్కాయి గంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వై .శ్రీ. ఎలాల శ్రీనివాస్, మాజీ గ్రామ వి కమిటీ అధ్యక్షులు ప్రభు దాస్, తక్కూరి కిషన్ మంజుల, సీనియర్ మైనార్టీ నాయకులు ఎం.డి. నశీర్, ఫైవ్ స్టార్ ఆటో యూనియన్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు ఎం.డి. అర్షద్, ఎండి నవీద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తీగల సంతోష్, సుదీర్, పాలెం కాంగ్రెస్ నాయకులు బద్దం ప్రవీణ్, బ్రహ్మయ్య, కుంట కిషన్, మునీర్, వివిధ మా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,సీనియర్ మైనార్టీ నాయకులు ఎం.డి. నశీర్, ఫైవ్ స్టార్ ఆటో యూనియన్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు ఎం.డి. అర్షద్, ఎండి నవీద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తీగల సంతోష్, సుదీర్, పాలెం కాంగ్రెస్ నాయకులు బద్దం ప్రవీణ్, బ్రహ్మయ్య, కుంట కిషన్, మునీర్, వివిధ మా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:– కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు సార్ ఆదేశానూసరం జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో %ూఎజుజూావీ% అవగాహన కార్యక్రమంలో ఏ ఎస్ ఐ పసివుద్దీన్ గారు మరియు షీ టీం ఇంచార్జ్ సునీత గారు షీటీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి %ఖఅఎఅశీఎఅ% లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని,ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి %ు–ూాఖీజు-ూూూ ( ుతీఝజవశ్రీ ూఝటవ%) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,
ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదనిఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియపర్చనైనది
ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని షీ టీమ్ వాట్స్ అప్ నంబర్ 8712670564 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది.ఈ ప్రోగ్రాం లో స్కూల్ యాజమాన్యం హెచ్ఎం నలంద, ఇతర ఉపాధ్యాయురాలు, షీ టీం సిబ్బంది ఏ ఎస్ ఐ పసివుద్దీన్ , హెచ్ సి సునీత, డబ్ల్యూ పి సి స్వప్న, శ్రీలత పాల్గొనడం జరిగింది

# అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్న కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలో అక్రమ ఇసుక రవాణా పెద్దవాగు ప్రాంతాలలో గల గ్రామాల నుండి అక్రమ ఇసుక రవాణా తరలించడమే కాకుండ, ఒర్రెల నుండి సైతం అక్రమంగా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని మోర్తాడ్ మండల బి.ఆర్.ఎస్. మండల పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలియా శనివారం మోర్తాడ్ మండల తాసిల్దార్ సత్యనారాయణకు, మోర్తాడ్ మండల ఎస్సై జి. అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడపకముందే బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ నాయకుల ప్రోద్బలంతో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొందరు విచ్చలవిడిగా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి అక్రమ ఇసుక రవాణా, అక్రమం మట్టి కొనసాగిస్తూ సహజ వనరుల దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన ఒకపక్క దేశవ్యాప్తంగా వర్షాలు లేక అతి భారీ నదులు, ప్రాజెక్టులు, ఎండిపోయి నీటి కొరత ఏర్పడుతుందని మేధావి వర్గం కేంద్ర ప్రభుత్వానికి సైతం నివేదిక బాల్కొండ నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, వాగులు సైతం ఎండిపోయి వ్యవసాయ బోర్లు ఎత్తిపోతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని తమ కాంగ్రెస్ నాయకులు, అనుచరులు అక్రమ ఇసుక రవాణా, మొరం, మట్టి, తరలించకుండా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకై మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణా, అక్రమ మొరం, మట్టి, తరలించకుండా అధికారులకు వినతి పత్రాలు అందించాలని ఆదేశాలు జారీ చేయడంతో తాము బి. ఆర్. ఎస్ .పార్టీ మండల నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కలిసి స్థానిక మోర్తాడ్ మండల తాసిల్దార్ కు, స్థానిక మోర్తాడ్ మండల ఎస్సై కి జి.అనిల్ కుమార్ రెడ్డికి, వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ రవాణాలను నియంత్రించాలని కల్లెడ ఏలియా అధికారులకు విన్నవించారు. అంతేకాకుండా కొందరు కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇన్చార్జి కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహంతో అక్రమ ఇసుక రవాణా, అక్రమ మొరం, మట్టి, తరలించకుండా నివారించాలని మండల బిఆర్ఎస్. పార్టీ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా కోరుతూ హెచ్చరించారు. ఒకవేళ అక్రమ రవాణాలు నియంత్రించకపోతే, పార్టీ ఆదేశాల మేరకు, రైతుల, ప్రజల ఆకాంక్ష మేరకు తాగునీరు, సాగునీరు, ఎద్దడి ఏర్పడకుండా ఉద్యమాలను కొనసాగిస్తామని మండల బి.ఆర్.ఎస్. అధ్యక్షులు కల్లెడ ఏలియా అన్నారు. ఈ వినతి పత్రం కార్యక్రమంలో మోర్తాడ్ మండల ఎం.పీ.పీ. శివ లింగు శ్రీనివాస్ ,జడ్పిటిసి బద్దం రవి, మోర్తాడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోగా ధరణి ఆనంద్, మండల వైస్ ఎంపీపీ తోగేటి శ్రీనివాస్, దొనకల్ ఎంపిటిసి అశోక్, మాజీ సర్పంచ్ దడివే నవీన్, మండల కో ఆప్షన్ సభ్యులు ఇంతియాజ్, ఆత్మ కమిటీ చైర్మన్ ఎలాల ఏనుగు రాజేశ్వర్, నాయకులు సి.హెచ్ గంగాధర్, బిఆర్ఎస్ నాయకులు గంధం మైపాల్, కమ్మర్ పెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాపాయి పవన్, కె,చిన్న రాజేశ్వర్, యూసుఫ్, మాజీ సర్పంచులు సుంకేట సుభాష్, నాయకులు దేవదాస్, సాయిరాం, చిన్నారెడ్డి, సి.హెచ్. గంగాధర్, మురళి, రోహిత్, సంజయ్, ఉదయ్, రాజు, మహేందర్ పలువురు పాల్గొన్నారు.

# నార్కోటిక్ డాగ్స్ (పోలీస్ జాగిలం) ద్వారా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల పై ప్రత్యేక నిఘా





అక్షర విజేత సిద్దిపేట
ఈ కార్యక్రమంలో చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగింది నార్కోటెక్ డాగ్స్ ద్వారా చిన్నకోడూరు మండల కేంద్రంలో, గుర్రాలగొంది, అనంతసాగర్ గ్రామాలలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో మరికొన్ని బ్లాక్ స్పాట్స్ లలో త్వరలో తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు సమూలంగా నిర్మూలించే విధంగా ప్రణాళికలు తయారు చేయడం జరిగింది. అమ్మే వారిపై కొనే వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠినంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు కలిగివున్న, రవాణా చేసిన, ఇతరులకు అమ్మిన ఎలాంటి సమాచారం డయల్ 100 లేదా చిన్నకోడూర్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

## కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం

## పట్టణ అధ్యక్షుడు మైససురేష్



అక్షర విజేత వర్ధన్నపేట
వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తానని కేబినెట్ సమావేశంలో ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు మైస సురేష్,లు అన్నారు. రైతులందరు సంతోషాన్ని వ్యక్తం చేసి సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్దిరోజుల్లోనే గ్యారెంటీలు అమలు చేస్తూ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం 2లక్షల రుణమాఫీ చేస్తున్నారని అన్నారు.ప్రతిపక్ష నాయకులు హరీష్ రావు రాజీనామా కు సిద్ధంగా ఉండాలని ఆగస్టు 15 వరకు మీ రాజీనామా పత్రం స్పీకర్ కి అందజేయాలని హెద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ అంగోతు అరుణ,కౌన్సిలర్స్ రామకృష్ణ, రవీందర్,పోశాల వెంకన్న గౌడ్,శ్రీధర్, గుజ్జ రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి శీను, సమ్మెట రాజు, ఎద్దు రాజు, అక్బర్,శ్రీనివాస్,చీటూరి రాజు రామకృష్ణ, రవీందర్,పోశాల వెంకన్న గౌడ్,శ్రీధర్, గుజ్జ రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి శీను, సమ్మెట రాజు, ఎద్దు రాజు, అక్బర్,శ్రీనివాస్,చీటూరి రాజు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,